IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
https://epaper.suryavastavam.com

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
RNI APTEL : 16517

సోమవారం | 10 జూన్ 2024 | తిరుపతి



“అమరవపురంలో..అక్షర శిఖరం”

సంపుటి 1 | సంచిక 6
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# ముచ్చటగా మూడోసారి.. నరేంద్రమోదీ అనే నేను

న్యూఢిల్లీ 9 జూన్ (సూర్య వాస్తవం) : భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది. ఈసారి ఐదుగురు తెలుగు ఎంపీలకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 8వేల మంది దేశ, విదేశీ ప్రముఖులతో పాటు సార్క్ సభ్య దేశాల నేతలు హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజనీకాంత్‌తో పాటు ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు.వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంలో జన్మించిన మోదీ.. రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తనదైన నాయకత్వ పటిమతో వరుసగా



2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజార్టీ సాధించిపెట్టారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ‘మోదీ గ్యారంటీ’ పేరుతో గెలుపు బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకుని.. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయతీరాలకు చేర్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర నేత మోదీనే. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగానూ రికార్డు సృష్టించారు.

## తేనీటి విందులో.. కాబోయే మంత్రులకు మోదీ కీలక సూచనలు



న్యూఢిల్లీ 9 జూన్ (సూర్య వాస్తవం) : ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి అంతా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భాజపా నుంచి కాబోయే మంత్రులకు తేనేటి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేశ అభివృద్ధి కోసం ఈ భేటీలో నేతలకు మోదీ కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలని.. దేశ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయాలని మోదీ దిశానిర్దేశం చేశారు. మరికొన్ని గంటల్లో ప్రారంభం కానున్న ప్రమాణ స్వీకారంలో మోదీతో పాటు కొందరు కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సారి ఇద్దరు మాజీ సీఎంలకు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కినట్లు సమాచారం. వీరిలో హరియాణా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

అమరావతి 9 జూన్ (సూర్య వాస్తవం) :ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కార్యక్రమ ప్రత్యేక అధికారులు ప్రద్యుమ్న, బాబు ఏ, వీర పాండ్యన్, వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్, రాష్ట్ర అదనపు డీజీపి బాగ్చి, ఐ.జీ.లు రాజశేఖర్ బాబు, అశోక్ కుమార్, పోలీస్ కమిషనర్ రామకృష్ణ, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మిలతో కలిసి గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్కు మేధా టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత వారు మేధా టవర్స్



సమీపంలో ఎంపిక చేసిన సభాస్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.ప్రధాన సభాస్థలి వెనుక భాగంలోని గుంటలను పూడ్చి వీఐపీలు వచ్చేందుకు వీలుగా చదును చేసే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వేదిక వద్ద, బారికేడింగ్, బ్లాక్ ల విభజన, వంటి ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు.అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం వీక్షించేందుకు వీలుగా సభ ప్రాంగణంతో పాటు వెలుపల ఎంపిక చేసిన ప్రదేశాలలో ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం ఆయన ఆ రోజు కార్యక్రమానికి విచ్చేయు ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు, సాధారణ పౌరులకు వివిధ ప్రదేశాలలో ఎంపిక చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ ప్రదేశాల నుండి ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను నిర్మించి, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ క్రమంలో ఎలిట్ విస్టాస్ లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు తదితర ప్రముఖులకు పార్కింగ్ స్థలాన్ని వారు ఎంపిక చేశారు. అక్కడ నుండి వారు సభాస్థలికి చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారిని ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేకమైన వస్త్రాలతో సుందరీకరించాలన్నారు.

## అభివృద్ధి పరుగులు పెట్టే దిశగా ఏపీ సి ఎస్ చర్యలు

సెక్రటేరియట్, సూర్య వాస్తవం: రాజధాని రైతులకు ఏపీ సీఎస్ గుడ్ న్యూస్ తెలిపారు. 2014లో ఏపీ సీఎంగా చంద్రబాబు గెలవడంతో రాజధాని ప్రాంతానికి 30 వేల ఎకరాలపైగానే భూములిచ్చారు.2019లో వైఎస్ జగన్ సీఎం అవగానే మూడు రాజధానులను తెరపైకి తీసుకొచ్చారు. రాజధాని భూములను అభివృద్ధి చేయలేదు. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారే వరకూ సైతం నిరసనలు వ్యక్తం చేశారు. తాజాగా ప్రభుత్వం మారడంతో రాజధాని ప్రాంతం కళకళలాడుతోంది. అటు ప్రభుత్వం కూడా రాజధానిని అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది. దీంతో




రాజధాని రైతులకు సీఎస్ నీరబ్ కుమార్ గుడ్ న్యూస్ తెలిపారు. అమరావతి రాజధాని పనులు చేపట్టాలని ఆదేశాలొచ్చాయని చెప్పారు. ఉద్దండరాయుని పాలెం దగ్గర రాజధాని కోసం ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. పెండింగ్ పనుల పూర్తికి కార్యాచరణ తయారు చేస్తున్నామన్నారు. సీఎంగా చంద్రబాబు, మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రాజధాని ప్రాంత పనులుప్రారంభిస్తామని పేర్కొన్నారు. అమరావతి రాజధానిలో 25 ప్రాంతాలను గుర్తించామని, రాజధానికి భూములిచ్చిన రైతుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎస్ నీరబ్ కుమార్ స్పష్టం చేశారు.

## కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు ప్రమాణం

న్యూఢిల్లీ 9 జూన్ (సూర్య వాస్తవం) : కేంద్రమంత్రిగా టీడీపీ నేత, శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రమాణం చేశారు. రామ్మోహన్ శ్రీకాకుళం నుంచి వరుసగా మూడోసారి విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఏపీ నుంచి రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రిగా ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. టీడీపీకి రెండు కేంద్రమంత్రి పదవులు ఇచ్చారు. ఏపీ నుంచి ముగ్గురికి కేంద్ర కేబినెట్లో



చోటు దక్కింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తాను ఎన్డీయే ప్రభుత్వంలో ఈరోజు కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లకు, అలాగే తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపించిన ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ రాసుకొచ్చారు.

## శ్రీనివాసవర్మకు కేంద్ర మంత్రివర్గంలో చోటు

న్యూఢిల్లీ 9 జూన్ (సూర్య వాస్తవం) : కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి ఇవాళ కేంద్ర మంత్రిగా ఎదిగిన నరసాపురం బీజేపీ ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మ మీడియాతో మాట్లాడారు.



కష్టపడి పనిచేసే వారికి బీజేపీలో గుర్తింపు లభిస్తుందనడానికి తనకు దక్కిన మంత్రి పదవే నిదర్శనమని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో తనకు కూడా స్థానం లభించడం సంతోషం కలిగిస్తోందని తెలిపారు. బీజేపీలో ఓ కార్యకర్తగా తన ప్రస్థానం మొదలైందని, గత 34 ఏళ్లుగా పార్టీతో నడుస్తున్నానని శ్రీనివాసవర్మ వెల్లడించారు. నరసాపురం లోక్ సభ టికెట్ వచ్చినప్పుడు, కార్యకర్తలు గెలుపుపై తనకు భరోసా ఇచ్చారని తెలిపారు. తన విజయం కోసం బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. తనకోసం రాయలసీమ నుంచి కూడా వచ్చి ప్రచారం చేశారని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో ఇప్పటివరకు సహకరించి, ప్రోత్సహించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని శ్రీనివాసవర్మ పేర్కొన్నారు.

## పురందేశ్వరికి లోక్‌సభ స్పీకర్ పదవి ఇచ్చే అవకాశం

అమరావతీ, సూర్య వాస్తవం : ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మూడు ఎంపీ స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి నుంచి ఎంపీగా గెలిచిన పురందేశ్వరికి నిరాశ ఎదురయ్యింది.కేంద్ర కేబినెట్‌లో ఆమెకు చోట్ దక్కలేదు. ఏపీ నుంచి మొత్తం ముగ్గురు ఎంపీలు గెలిచిన సంగతి తెలిసిందే. నిన్నటివరకు పురందేశ్వరికి కేంద్రమంత్రి పదవి వస్తుందని జోరుగా ప్రచారాలు జరిగాయి. కానీ చివరికి నరసాపురం ఎంపీ శ్రీనివాస వర్మకు కేబినెట్ బెర్త్ ఖాయమైంది. అయితే పురందేశ్వరికి లోక్‌సభ స్పీకర్ పదవి ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## కేంద్రమంత్రిగా రెండోసారి ప్రమాణం చేసిన కిషన్ రెడ్డి

### సికింద్రాబాద్ నుంచి వరుసగా రెండోసారి విజయం

న్యూఢిల్లీ 9 జూన్ (సూర్య వాస్తవం) : కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. కిషన్ రెడ్డి హిందీలో కేంద్రమంత్రిగా ప్రమాణం చేశారు. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. మోదీ 2.0 కేబినెట్‌లో ఆయన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగు రాష్ట్రాల నుంచి మోదీ కేబినెట్లో ఐదుగురికి చోటు దక్కింది. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలకు, ఏపీ నుంచి ఒక బీజేపీ ఎంపీకి, టీడీపీ నుంచి ఇద్దరికి చోటు దక్కింది.



# సంపాదకీయం

## రెడ్ బుక్ అటెన్షన్‌పై అధికారుల్లో హై టెన్షన్

- దడ పుట్టిస్తున్న రెడ్ మార్కులు, అండర్ లైన్లు
- హిట్ లిస్టులో ఆఫీసర్లకు ఇక్కట్లేనా
- అధికారుల గుండెల్లో గుబులు.
- టెన్షన్ తో ఉరుకులు పరుగులు.
- అపాయింట్మెంట్ల కోసం నానా అగచాట్లు
- ఇక్కట్లు తప్పవని పైరవీలు.. ప్రాపకాలు..




ఏపీ, సెక్రటేరియట్,(సూర్య వాస్తవం) కథనం.

వైసీపీ పార్టీ హయాంలో కొంత మంది అధికారులు గీత దాటి మరీ వ్యవహరించారు.తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంతో పాటు, అక్రమ అరెస్టులు చేశారని, వారినెవ్వరిని వదిలి పెట్టేది లేదని అందరి పేర్లూ రెడ్ బుక్‌లో ఉన్నాయని నారా లోకేష్ హెచ్చరిస్తూ వస్తున్నారు. ఇలా హెచ్చరిస్తున్నారని చెప్పి సీఐడీ అధికారులు కోర్టులో కూడా పిటిషన్ వేశారు.చంద్రబాబు బెయిల్ రద్దు వాదనల సమయంలో సుప్రీంకోర్టులోనూ వినిపించారు. ఇప్పుడు ఆ రెడ్ బుక్ అమలు చేసేందుకు అవకాశం టీడీపీకి .. నారా లోకేష్‌కు వచ్చింది. అందుకే అధికారులు గుబులు పడుతున్నారు.

### తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలే చాన్సే లేదంటున్న నారా లోకేష్..

ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిన తర్వాత నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. కక్ష సాధింపులు అనేవి తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. అప్పుడే చాలా మందిలో ఇక రెడ్ బుక్ ను అమలు చేయరా అని ప్రశ్నించారు. కానీ కక్ష సాధింపులు ఉ్నండబోవని చెప్పాను కానీ..తప్పు చేసిన వారిని వదులుతానని చెప్పలేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో ఉన్నాయని వారిపై చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తానని అంటున్నారు. అంటే రెడ్ బుక్ అమలు జరిగి తీరుతుందని చెప్పకనే చెప్పారు. దీంతో అధికారుల్లో గుబులు ప్రారంభమయింది..

### కొంత మంది అధికారుల్ని కలిసేందుకు చంద్రబాబు నిరాసక్తత

తాము ప్రతిపక్షంలో ఉండగా కొంత మంది అధికారులు వ్యవహరించిన తీరు.. తప్పుడు కేసులు పెట్టి వేధించిన వైనంపై టీడీపీ అగ్రనాయకత్వంలో చాలా ఆగ్రహం ఉంది. అలాంటి అధికారులను క్షమించే ప్రశ్నే లేదంటున్నారు. టీడీపీ గెలిచిన తర్వాత పలువురు అదికారులు చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లిలోని నివాసానికి వస్తున్నారు. అయితే అందరికీ చాన్స్ ఇవ్వడం లేదు. చీఫ్ సెక్రటరిగా ఉన్న జవహర్ రెడ్డికి కేవలం బోకే ఇచ్చే అవకాశం మాత్రమే కల్పించారు. ఆయన తీరుపై చంద్రబాబు ఆగ్రహం ఉన్నారు. పైగా జవహర్ రెడ్డిపై అనేక ఆరోపణలు ఉన్నాయి.దీంతో ఆయనను సెలవుపై పంపేశారు. అలాగే సీఐడీ చీఫ్ గా ఉన్న ఐపీఎస్ అధికారి సంజయ్ కూడా చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నించారు. లీవు పెట్టి అమెరికా వెళ్లాలనుకున్న ఆయన ప్రయత్నాలను నిలువరించారు.దీంతో ఆయన చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు. కానీ ఆయనను చంద్రబాబు ఇంట్లోకి కూడా వెళ్లనీయలేదు. అలాగే ఇంటలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ సీతారామాంజనేలు, సీనియర్ ఐపీఎస్.. చంద్రబాబును కర్నూలులో అరెస్టు చేసిన కొల్లి రఘురామిరెడ్డి కూడా కలిసేందుకు ప్రయత్నించారు. వారెవరికీ అనుమతి లభించలేదు. ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేస్తామని కలిసేందుకు ప్రయత్నించిన గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని కూడా దూరం పెట్టారు . ఆయనను కలిసేందుకు కూడా చంద్రబాబు ఆసక్తి చూపించలేదు. వీరంతా రెడ్ బుక్ లో ఉన్నారని భావిస్తున్నారు.

### తప్పుడు కేసులు పెట్టిన వారందరికీ గడ్డు కాలమేనా ?

వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు టీడీపీ నేతలు అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నారు. సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా యాభై రోజులకుపైగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఆయన బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కేసుల్లో కనీస సాక్ష్యాలు లేవని స్పష్టం చేసింది. స్కిల్ కేసు సహా అన్నీ తప్పుడు కేసులేనని .. తప్పుడు కేసులు పెడుతున్న సీఐడీ అధికారుల్ని వదిలేది లేదని స్పష్టం చేసింది. సీఐడీ చీఫ్ గా ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లు పని చేశారు. ఒకరు పీవీ సునీల్ కుమార్ కాగా.. మరొరకరు సంజయ్. వీరిద్దరిపై టీడీపీ విరుచుకుపడుతూ వస్తోంది. రిషాంత్ రెడ్డి, జాషువా వంటి ఎస్పీలు సహా అనేక మందిపై ఆరోపణలు చేస్తోంది. టీడీపీ నేతల్ని విపరీతంగా వేధించిన వారిని వదిలే ప్రసక్తే లేదని చెబుతున్నారు.

### డిప్యూటేషన్ అధికారులు కీలకం !

రెడ్ బుక్‌లో ఉన్న వారిలో ఉన్న డిప్యూటేషన్ అధికారులు కీలకం. జగన్ సీఎం అయిన తర్వాత డిప్యూటేషన్ మీద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఇక్కడ కీలక పదవుల్లో ఉండి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారందరూ రిలీవ్ అవ్వాలన్నా అంగీకరించడం లేదు. డెప్యూటేషనుపై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమను రిలీవ్ చేయాలంటూ దరఖాస్తులు చేసుకుంటున్న డెప్యుటేషన్ పై వచ్చిన పలువురు అధికారులకు ఇదే చెబుతున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ మార్గదర్శిపై తప్పుడు కేసుల్లో ప్రధాన వ్యక్తి. ఆయన తాను పోతానంటూ లెటర్ పెట్టుకున్నారు. గనుల శాఖ ఎండీ వీజీ వెంకటరెడ్డి కూడా అదే చేశారు. ఇక సాక్షితో పాటు వైసీపీ ప్రచారానికి ప్రజాధనం దోచి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, మద్యం స్కామ్ ను తన చేతులపై నడిపించిన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి అంతా తాము తమ శాఖలకు వెళ్లిపోతామని లెటర్లు పెట్టుకున్నారు. ఏపీఎఫ్ఎస్ఎల్ ఎండీ మధుసూధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ చిలకల రాజేశ్వర్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు. తెలంగాణాకు వెళ్లేందుకు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ కూడా ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. తెలంగాణాకు వెళ్లేందుకు మరికొందరు కీలక శాఖల అధికారులూ దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే ప్రభుత్వం ఎవర్నీ కదలనీయకుండా చేస్తోంది. సెలవుపై వెళ్తానంటూ దరఖాస్తు చేసుకున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి సెలవునుకూడా తిరస్కరించారు. సెటిల్ చేయాల్సిన లెక్కలు చాలా ఉన్నాయని టీడీపీ నేతలంటున్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం... కీలకమైన విచారణలు, దర్యాప్తులు ఉండే అవకాశం ఉంది. ఎంతో మంది అధికారులు జైలుకెళ్లే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంటున్నారు.

# ప్రభుత్వ మద్యం దుకాణాలు రద్దు?

- ఏపీలో మద్యం పాత బ్రాండ్ల అమ్మకాలు
- మద్యం పాలసీలపైన సూర్య వాస్తవం



అమరావతీ, సూర్య వాస్తవం ప్రతినిధి.: ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమైంది. ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ వెంటనే జగన్ ప్రభుత్వంలో తీవ్ర విమర్శలకు కారణ మైన లిక్కర్ పాలసీ రద్దుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం ఇబ్బంది కరంగా మారిన మద్యం అమ్మక విధానం రద్దు చేస్తూ పొత్త పాలసీ ప్రకటించనున్నారు. దీంతో పాటుగా పాత బ్రాండ్ మద్యం అమ్మకాల ప్రారంభానికి రంగం సిద్ధం అవుతోంది. మద్యం అమ్మకాల్లో మార్పులు లిక్కర్ లవర్స్ కు గుడ్ న్యూస్ చెప్పేందుకు ఏపీలో కొత్త ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దు దిశగా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుత లిక్కర్ పాలసీ పైన పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ మందు బాబుల్లో ఆగ్రహం ఉంది. గతంలో తాము తీసుకునే బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో మందు బాబులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఊరూపేరూ లేని బ్రాండ్లు తెచ్చారంటూ అప్పటి విపక్షనేత చంద్రబాబు కూడా ప్రతి సభలో విమర్శలు చేస్తూ వచ్చారు.ప్రస్తుత పాలసీ రద్దు నాణ్యమైన బ్రాండ్లను తాము అధికారంలోకి రాగానే అన్ని నాణ్యత కలిగిన బ్రాండ్లను మాత్రమే అందుబాటులో ఉంచుతామని ప్రతి సభలో ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఏపీలో మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపుతున్నారు. కొత్త ప్రభుత్వం ఈ విధానం రద్దు చేసి తిరిగి ఆక్షన్ ద్వారా బార్లు, మద్యం దుకాణాలు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనివల్ల మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇందుకు సంబంధించిన కసరత్తులుఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించినట్లు సమాచారం.పాత బ్రాండ్ల రీ ఎంట్రీ ప్రయివేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వానికి ముందు అందుబాటులో ఉన్న విధంగానే అన్నిరకాల మద్యం బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుత డిస్టలరీలను రద్దు చేస్తూ తిరిగి కొత్త మద్యం దుకాణాలకు డిపాజిట్ ధరలను నిర్ణయించనున్నారు. గతంలో అమలు చేసిన మద్యం విధానం పైన ఆరోపణలు ఉండటంతో విచారణ చేయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, కొత్త ప్రభుత్వం వస్తూనే పాత మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావటంతో మందుబాబులకు రిలీఫ్ దక్కనుంది.

# 'సీఎంజీ జాగ్రత్త.. కల్పనా సోరెన్ వచ్చేశారు': భాజపా ఎంపీ హెచ్చరిక



రాంచీ (సూర్య వాస్తవం) : ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ ఉప ఎన్నికలో విజయం సాధించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన భాజపా ఎంపీ నిషికాంత్ దూబె .. ప్రస్తుత సీఎం చంపాయీ సోరెన్‌ను హెచ్చరించారు. అధికారంలోని జేఎంఎం పార్టీలో మరికొన్ని రోజుల్లో అంతర్గత కలహాలు మొదలవుతాయని పరోక్షంగా జోస్యం చెప్పారు. “చంపాయీజీ.. జాగ్రత్తగా ఉండండి. కల్పనా సోరెన్ వచ్చేశారు. రానున్న 7 రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి” అని ఉప ఎన్నికలో కల్పనా విజయాన్ని ఉద్దేశిస్తూ దూబె 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. జేఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామా చేయడంతో గాండేయ్ అసెంబ్లీ స్థానానికి ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో కల్పనా విజయం సాధించారు. భాజపా అభ్యర్థి దిలీప్ కుమార్ వర్మపై 27 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో ఆమె గెలుపొందిన సంగతి తెలిసిందే. కాగా.. మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది జనవరిలో మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్టు కావడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఆయన రాజీనామా చేయడంతో పాలన బాధ్యతలు కల్పనాకే దక్కుతాయని అంతా ఊహించారు. కానీ, పార్టీ సీనియర్ నేత చంపాయీ సోరెన్ సీఎం పీఠమెక్కారు.

## రామోజీ స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన నివాళి - కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు మరణం తనని ఎంతో కలచివేసిందని తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ అప్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి అన్నారు. అక్షరం అనాథ కాకుండా ఉండలంటే రామోజీరావు ఇప్పటివరకు తెలుగు భాష పట్ల చూపిన ప్రేమ, స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అప్పుడే మనం ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని యువతకు పిలుపునిచ్చారు. నేను ఉన్నతశిఖరాలను చేరుకోవాలని ఎప్పుడూ ఆశీర్వదించేవారు. నేను నిర్మాత, దర్శకుడిని కావటానికి ఒక విధంగా ఆయనే కారణం. రామోజీరావు మరణం నాలాంటి వారికి తీరనిలోటు” అని కేతిరెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## బంగ్లా ఎంపీ హత్య కేసులో కీలక పురోగతి.. శరీర భాగాలు గుర్తింపు



కోల్‌కతా (సూర్య వాస్తవం) : పశ్చిమ బెంగాల్‌లో హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆయన శరీర భాగాల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిన అధికారులు.. ఓ కాలువలో మానవ ఎముకలను గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి కీలక అనుమానితుడిని నేపాల్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. భారత్‌కు తీసుకువచ్చారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపు చేపట్టిగా.. బాధితుడిగా భావిస్తోన్న శరీర భాగాల ఎముకలు లభ్యమయ్యాయి. “వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో గాలింపు జరపగా.. ఆ కాలువలో మనిషికి సంబంధించిన ఎముకలు లభ్యమయ్యాయి. వాటిని ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపిస్తాం. ఇతర శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతుంది” అని పోలీసులు వెల్లడించారు. అంతకు ముందు ఎంపీ శరీరానికి సంబంధించినగా భావిస్తోన్న దాదాపు మూడున్నర కిలోల మాంసపు ముద్దను హత్య జరిగిన అపార్టుమెంటు సెప్టిక్ ట్యాంకులోనే గుర్తించారు. బంగ్లా ఎంపీని హత్య చేసిన అనంతరం అతడి శరీర భాగాలను ముక్కలుగా చేసి పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్న విషయం తెలిసిందే. అయితే, వీటిలో కొన్ని ఇప్పటికే లభ్యం చేసుకున్నప్పటికీ.. అవి నిర్ధరించుకోవడం కష్టంగా మారింది. దీంతో డీఎన్ఏ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం బాధిత ఎంపీ కుమార్తె బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతాకు రానున్నారు. మరోవైపు, ఈ హత్య కోసం ఎంపీ సన్నిహితుడే నిందితులకు దాదాపు రూ.5 కోట్లు చెల్లించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

## ఒడిశా సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ.. తెరపైకి సురేశ్ పుజారి



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా సిద్ధమవుతోంది. తొలుత జూన్ 10న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని భావించినప్పటికీ.. దానిని 12కు వాయిదా వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ కారణంగా తాజా మార్పు చోటు చేసుకుందని భాజపా నేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్ వెల్లడించారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం, మరుసటి రోజు నూతన ఎంపీలతో మోదీ భేటీ కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు భాజపా శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది. ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ భాజపా నేత, కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పుజారీ పేరు తెరపైకి వచ్చింది. తాజాగా ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆశావహుల జాబితాలో పుజారి పేరు కూడా ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన



పులివెందుల అర్బన్, సూర్య వాస్తవం: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. రౌడీ మోమో కేఫ్ మరియు సిరి సంజీవని, ది మిల్లెట్స్ కేఫ్ వారి సౌజన్యంతో మాస్టర్ యువకషోర్, యువరాజ డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారు సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహా గణపతిం మనసా స్మరామి అంటూ సాగే ఈ పాటతో మొదలై నా అందం చూడు బావయ్యో జనపదం,అందమైన ప్రేమరాణి చెయ్యి తగిలితే..,సొమ్మసిల్లి పోతున్నవే ఓ సిన్న రాములమ్మ, కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి, నా కళ్ళు చెపుతున్నాయి నిను ప్రేమించానని తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ యువకషోర్, ప్రకాష్ సిరి సంజీవని , ప్రియతమ రౌడీ మోమో కేఫ్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ సిబ్బంది





జగ్గయ్యపేట, 9 జూన్ (సూర్య వాస్తవం) : 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఏసీపి డాక్టర్ రవి కిరణ్, జగ్గయ్యపేట సీఐ జానకిరామ్ వారి సిబ్బందితో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఆదివారము మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పేద పిల్లల కోసం నోట్ బుక్స్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో పిల్లలు గంజాయికి అలవాటు పడి ఆరోగ్యము, భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని తక్షణమే గంజాయిని నియంత్రించాలని మరియు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రజలతో స్నేహభావంతో ప్రవర్తించాలని అన్నారు. అవసరమైతే ట్రాఫిక్ సిబ్బంది పెంచాలని అన్నారు. పోలీసు సిబ్బందితో అండగా ఉంటానని ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొని రావాలని వెంటనే సమస్యని పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్ఐ. సూర్య భగవాన్ మరియు ఎస్ఐ. పద్మారావు, పెనుగంచిప్రోలు ఎస్ఐ. రాంబాబు, చిల్లకల్లు ఎస్ఐ. సతీష్, ట్రాఫిక్ ఎస్ఐ. శ్రీనివాసరావు, హెచ్.సి. వెంకటేశ్వరరావు, పిసీలు ఉమా, నాగేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బర్డ్‌లో రోగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



తిరుపతి, (సూర్య వాస్తవం) :బర్డ్ ఆసుపత్రిలో 110 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల తమిళనాడు ధర్మపురికి చెందిన దాత శ్రీ సుబ్రమణియన్ బర్డ్ ఆసుపత్రిలో కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆధునీకరణకు రూ.కోటి విరాళంగా అందించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా యూకే సాంకేతిక సహకారంతో ఎండోలైట్ కంపెనీ వారు అత్యాధునిక సాంకేతిక సహకారంతో తయారు చేసిన ఎక్కువ మన్నిక గల కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించారు. బర్డ్ ఆసుపత్రి చేస్తున్న సేవలకు గానుఎండోలైట్ కంపెనీ వారు అసలు ధరలో 50 శాతం రాయితీతో అల్యూమినియంతో తయారు చేసిన ఈ కృత్రిమ అవయవాలను టీటీడీకి అందించారు. వీటిని ధరించిన రోగులు సాధారణ వ్యక్తుల్లాగే అత్యంత సులభంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవగలుగుతున్నారు. ఇదివరకు తాము జైపూర్, ఇతర ప్రాంతాల్లో తయారైన కృత్రిమ అవయవాలను ఉపయోగించామని, వాటికంటే కూడా ఈ అవయవాలు సౌకర్యవంతంగా ఉన్నాయని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బర్డ్ ఆసుపత్రి డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, రోగుల బంధువులు పాల్గొన్నారు.

## జూన్ 11న అయోధ్యకాండ 11వ విడత అఖండ పారాయణం

తిరుమల, (సూర్య వాస్తవం) : లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై జూన్ 11వ తేదీ 11వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం జరుగనుంది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 40 నుండి 44వ సర్గ వరకు మొత్తం ఐదు సర్గల్లో 162 శ్లోకాలు, యోగవాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 187 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, ఎస్.వి.వేద విశ్వవిద్యాలయం, టీటీడీ వేదపండితులు, టీటీడీ సంభావన పండితులు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ పారాయణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.



## ప్రజా పరిషత్ సభ్యులు, ఉద్యోగస్తులకు ధన్యవాదాలు

– రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి



రాజంపేట టౌన్ సూర్య వాస్తవం: రాజంపేట మండలం ఆకేపాడు గ్రామపంచాయతీ తన ఎస్టేట్లో ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు మరియు జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగస్తులతో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలు జిల్లా అభివృద్ధికి మీ సహాయ సహకారాలు మరవలేనని ఆయన అన్నారు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు ,అభివృద్ధికి ఎంత కృషి చేశామని ఆయన అన్నారు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేసేదానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వైయస్సార్ జిల్లా జిల్లా పరిషత్ సభ్యులు, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎద్దుల విజయసాగర్ బృందం



నందలూరు, సూర్య వాస్తవం: రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మార్కెట్ యార్డ్ ఎక్స్ చైర్మన్ అయినా ఎద్దుల విజయసాగర్ మోడీ ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారానికి తన బృందముతో బయలుదేరడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గురించి మన రాష్ట్రానికి మన దేశానికి ప్రధానమంత్రిగా మోడీ ఉన్నత కాలం ఉండాలని ఆయన వల్లనే మన దేశానికి మన రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు ఇకమీదట 2019లో కూడా మోడీ ప్రధానమంత్రిగా ఉంటారని ఆయన దృఢసంకల్పంతో చెప్పినారుఈ కార్యక్రమానికి నేను హాజరు కావడం చాలా సంతోషంగా ఉన్నాదని ఆయన తెలిపారు.

## మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే వరదను కలిసిన పోలీసులు

ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం: నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని ఆదివారం ప్రొద్దుటూరు డిఎస్పీ, సిఐలు, ఎస్సై లు, పలువురు పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూడాలని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.



## సమ్మర్ క్యాంపు ముగింపులో భాగంగా బహుమతుల ప్రదానం



సింహాద్రిపురం ప్రతినిధి, సూర్య వాస్తవం: శాఖ గ్రంథాలయం కోరంగుంటపల్లి లో విద్యార్థులకు మే 17 నుంచి జూన్ 7వ తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగింది. సమ్మర్ క్యాంపు వలన పిల్లలకు కథలు చెప్పడం మరియు రాయడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలకు కథల పోటీలు ఆటల పోటీలు పద్యాల పోటీలు పెట్టడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరిగింది. గ్రంథాలయ అధికారిని జె. గంగాదేవి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తాం

– ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు..ఆదివారం ఆయన స్థానిక ఆర్ అండ్ బి బిల్డింగ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు తనకు 23 వేల ఓట్లు మెజారిటీ సాధించేందుకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు ఎవరు చేయకూడదని చెప్పారని, కేవలం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారని కేవలం 11 సీట్లు సాధించారంటే ఎంత దుర్మార్గమైన పాలన ప్రజలకు అందించారో తేలిందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తనను ఎవరైనా నేరుగా వచ్చి కలవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

చక్రయ పేట ప్రతినిధి, సూర్య వాస్తవం: చక్రయ పేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో ఆదివారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు శ్రీ నాయని శ్రీనాథ రెడ్డి సతీమణి హరిత రెడ్డి కుమారులు హర్షిత్ రెడ్డి, కృతిక్ రెడ్డి 3,00, 116 రూపాయలు విరాళం బెంగళూరునుండి చక్రాయపేట ఏపీజీబీ లోని దేవస్థానం బ్యాంకు అకౌంటుకు జమ చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. వీరి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో క్షేమంగా వుండాలని వారి పేరుమీద పూజలు జరిపించినట్లు తెలిపారు. గండి క్షేత్రములో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి ఆకర్షితులై నిన్నటి దినం 3 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన సురేష్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి ఈ ఇద్దరు మిత్రులు విరాళం పంపడం విశేషం.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు...

నంద్యాల (సూర్య వాస్తవం) : నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనూ మరియు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయదుంబిధిని మోగించిన సందర్భంగా మరియు మూడోసారి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సందర్భంలో బిజెపిపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి,స్వీట్స్ పంచి,సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కసిటి కృష్ణమూర్తి స్వామి రెడ్డి బాలముని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు స్వాతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అరుణ, ఉపేంద్ర రెడ్డి,లక్ష్మిరెడ్డి ఇనుగురు రమేష్ బాబు,గాండ్ల ఈశ్వర్, సాయి, నాగమద్దిలేటి, మోహన్ రెడ్డి,రామ్ సుబ్బారెడ్డి, గురుబ్రహ్మం, చల్ల మధు,,భరత్ షణ్ముఖ, శివయ్య, లక్ష్మినరసింహ, శ్రీనాథ్,సుబ్బారావు, మల్లేశ్వర్ గౌడ్ నాగేంద్రబాబు, ప్రశాంత్,కేదార్నాథ్ సాయి మనోజ్,సుభాష్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## కార్యకర్తలే నా కుటుంబం..

### ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటా



తిరుపతి (సూర్య వాస్తవం) :తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే నా కుటుంబ సభ్యులని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం ఎమ్మెల్యే హోదాలో మొదటి సారి చంద్రగిరిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి ప్రమాదంలో అశువులు బారిన సీనియర్ నాయకుడు టీడీపీ నేతలు గంగపల్లి భాస్కర్, దర్శకుడు భాను ప్రకాష్ రెడ్డి (బన్నీ) చిత్రపటాలకు నివాళులర్పించారు. వారు చేసిన కృషిని స్మరించుకున్నారు. అనంతరం గంటకు పైగా కార్యకర్తలతో ముచ్చటించారు. కార్యకర్తల కృషి ఫలితంగానే రికార్డు మెజార్టీ సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని, ఆరోగ్యం కుదుట పడగానే నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తానని పేర్కొన్నారు.

## అంగన్వాడి బడిబాట...




చాగలమర్రి, (సూర్య వాస్తవం) : అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి బడిబాట నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ జిల్లా చంద్రకళ అన్నారు. చాగలమర్రిలోని 17వ అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ చంద్రకళ మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరుతూ వార్డులో ర్యాలీ నిర్వహించామన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలకు పంపే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. బడిబాట కార్యక్రమం ఈనెల ఒకటి నుండి 12వ తేదీ వరకు ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మానసిక, శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు ఆరోగ్య కార్యకర్తలతో నిర్వహిస్తూ ఉంటామన్నారు. ఒక్కపూట సంపూర్ణ భోజనంతోపాటు గుడ్డు, ఇష్టకాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, అంగన్ వాడి సహాయకురాలు సుజాత, ఆశ వర్కర్ శివలక్ష్మి, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

## పిల్లలతో సహ వివాహిత అదృశ్యం

మేడ్చల్ (సూర్య వాస్తవం) : మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి పీర్జాదిగూడ చెన్నారెడ్డి ఎన్ క్లేవ్ లో ప్రాంతంలో తన ఇద్దరు పిల్లలతో ఓ వివాహత అదృశ్యం అయింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు గోపాలగిరి గ్రామానికి చెందిన యమున (23) కు నరేష్ తో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా భర్తతో గొడవపడ్డ యమున గత నెల ముప్పయ్ న పిల్లలతో సహ పీర్జాదిగూడ లోని తండ్రిదండ్రుల దగ్గరికి వచ్చింది. కాగా ఈ నెల అయిదున తల్లి , తండ్రి పనుల మీద బయటికి వెళ్లగా తన ఇద్దరు పిల్లలతో సహా వెళ్లిపోయింది. కాగా ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో యమున తండ్రి యాకయ్య మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ప్రత్యేక వైద్య శిబిరాన్ని జాతరలు ఏర్పాటు



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జూన్ 9 (సూర్య వాస్తవం) : జిల్లా పాడేరు మోదకొండమ్మ జాతర పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని జాతరలు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన నూట 219 మంది రోగులకు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతరలో ప్రజలు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. జాతరలో విక్రయించే నిలువ ఆహారాన్ని, నిలవ పానీయాలను స్వీకరించరాదని ఆమె తెలిపారు. దీనివల్ల ఉదర సంబంధమైన రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఎపెడమిక్ సీజన్ కావడంతో ప్రజలందరూ అపరమ్మత్తంగా ఉండాలని వ్యాధులు ప్రబలును వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వద్దకు వెళ్లి మెరుగని చికిత్స పొందాలి అన్నారు. గర్భిణుల అందరూ ఆసుపత్రి పొందాలని ఆమె తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. జాతరలో నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## రామ్మోహన్ నాయుడు కు చోటు దక్కడం పట్ల సిక్కోలు జిల్లా వాసుల ఆనందం

శ్రీకాకుళం జూన్ 9 (సూర్య వాస్తవం) : కేంద్ర క్యాబినెట్ లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కు చోటు దక్కడం పట్ల సిక్కోలు జిల్లా వాసులు సర్వత్రా ఆనందం వ్యక్తం చేస్తున్నారు... పార్లమెంట్ సభ్యునిగా మూడు సార్లు గెలుపొందిన రామ్మోహన్ నాయుడు హ్యాట్రిక్ విజయం సాధించి సత్తా చాటారు.. కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఆకస్మిక మరణం తో 2012 లో రాజకీయ రంగ ప్రవేశం చేసి తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందారు. మొదటి సారిగా 2014 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం పార్లమెంట్ నుండి లక్షా 27 వేల ఓట్ల మెజారిటీ తో వైసీపీ ఆనాటి వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి పై విజయం సాధించారు. అనంతరం 2019 లో రెండవ సారి వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పై ఏడు వేల ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.. ముచ్చటగా మూడో సారి శ్రీకాకుళం పార్లమెంట్ నుండి మూడు లక్షల 27 వేల 901 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించి సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు... ఈ విజయం జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుంది. ప్రస్తుతం ఎన్ డి ఎ కూటమిలో టీడీపీ చేరడం.. కీలక భూమిక పోషిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఇచ్చిన రెండు మంత్రి పదవుల్లో శ్రీకాకుళం నుండి కేంద్ర క్యాబినెట్ లో మంత్రి పదవి దక్కించుకున్నారు. గతంలో స్వర్గీయ ప్రధాన మంత్రి వాజుపాయి హయాంలో తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. ఎంపీ గా పదేళ్లు రాజకీయ జీవితంలో రామ్మోహన్ నాయుడు వివాద రహితునిగా సౌమ్యుడు గా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్రం కోసం ఆయన పార్లమెంట్ వెలుపల చేసిన ప్రసంగాలు ప్రజలకు చేరువ చేశాయి. ప్రత్యేక హెూదా... విశాఖ ఉక్కు కర్మాగారం.. ప్రైవేటీకరణ యోజన విరమించుకోవాలని.. రైల్వే జోన్ రాష్ట్ర సమస్యలపై రామ్మోహన్ నాయుడు గళం విప్పిన తీరు ప్రజల్ని బాగా హత్తుకుంది.. జిల్లాలో రాజకీయ ప్రసంగాలకు ప్రజాదరణ గణనీయంగా పెరిగింది.. 37 ఏళ్ల వయస్సులో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరయ్యే సభలు సమావేశాల కు జనం పోటెత్తడమే నిదర్శనం అని మా శ్రీకాకుళం ప్రతినిధి ఎస్. జోగి నాయుడు అంటున్నారు....

## అమెరికా పర్యటన లో తెలంగాణ మంత్రులు..!

### కోకాకోలా గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్ తో భేటీ



హైదరాబాద్ (సూర్య వాస్తవం) : అమెరికా పర్యటన లో ఉన్న ఐటీ పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అట్లాంటాలోని కోకా-కోలా హెడ్ క్వార్టర్స్ లో కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్ సమావేశమయ్యారు. ఇరువురు నేతలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోకా-కోలా మేనేజ్ మెంట్ ను ఆహ్వానించారు. దాదాపు గంటన్నర సేపు జరిగిన సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన పరిస్థితులను విజువల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడ ప్లాంట్ స్థాపించినా అందుకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని కోకా-కోలా ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. భారత దేశంలో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని, గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని మంత్రుల బృందం జోనథన్ కు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం పట్ల సానుకూలంగా స్పందించిన జోనథన్ హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.మంత్రులతో పాటు ఐటీ,పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జయేష్ రంజన్ పెట్టుబడుల శాఖ స్పెషల్ సెక్రెటరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఇతర బృందం పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు హామీ ఇచ్చిన 2 లక్షల 50 వేల ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సీ.హెచ్ విఠల్ డిమాండ్

హైదరాబాద్ (సూర్య వాస్తవం) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు హామీ ఇచ్చిన 2 లక్షల 50 వేల ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సీ.హెచ్ విఠల్ డిమాండ్ చేసారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో ఆఉఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడిచింది. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక రకాల హామీలిచ్చారని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులు, నిరుద్యోగులకు సంబంధించి ప్రధానంగా హామీలిచ్చారు. వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు.రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2 లక్షల ఉద్యోగ ఖాళీలను పూర్తిచేయకపోవడం, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు ఆక్రోశానికి గురయ్యారు.రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు బీఆర్ఎస్ సర్కారుపై కక్షగట్టి గద్దెదించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆవేదనను పట్టించుకోవడం లేదు.2 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం, నిరుద్యోగ భృతి అమలు, టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన, డీఎస్సీ నోటిఫికేషన్ జారీ, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలను ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.కాని, 6 నెలలు గడిచినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లతో మాత్రమే ఖాళీ ఉద్యోగాలను పూరించింది తప్పితే.. ఇప్పటివరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. 2 లక్షల ఖాళీ ఉద్యోగాల భర్తీ కోసం జూన్ 2 తారీఖు లోగా నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి సెప్టెంబరు 17 లోగా నియామకపత్రాలు ఇస్తామని స్వయంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది..? 2 లక్షల ఉద్యోగ ఖాళీల్లో 200 కూడా పూరించలేదు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచింది.జూన్ మాసం తర్వాత పెద్దఎత్తున ఉద్యోగులు (సుమారు 50 వేల మంది) రిటైర్ కాబోతున్నారు. దీంతో గతంలోని 2 లక్షల ఉద్యోగ ఖాళీలకు తోడు అదనంగా 50 వేల ఉద్యోగ ఖాళీలు ఏర్పడనున్నాయి. అయితే నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం కూడా అన్యాయమే చేస్తోంది.ఇన్నిరోజులు ఎన్నికల కోడ్ సాకుతో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేసింది.రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఆవేదనతో కుమిలిపోతున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల 50 వేల ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ విటల్ డిమాండ్ చేసారు.లేదంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల తిరస్కారానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## పది రోజుల్లోనే సీన్ మారిపోయింది : కాటసాని



పాణ్యం (సూర్య వాస్తవం) : ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి వైసీపీ నేతలు ఇంకా కోలుకున్నట్టు లేదు. వారిని ఇప్పటికీ ఓటమి బాధ వేధిస్తూనే ఉంది. అంత దారుణంగా ఎలా ఓడిపోయామన్నది వారికి అర్థం కాని విషయంలా మారింది. అయితే, కొందరు మాజీ ఎమ్మెల్యేలు తమ ఓటమికి దారితీసిన అంశాలు ఇవేనంటూ మీడియా ముందుకు వస్తున్నారు. తాజాగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా స్పందించారు. వైసీపీ ఓటమికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా ఓ కారణమని విశ్లేషించారు. దీనిపై టీడీపీ చేసిన ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, రైతుల భూములు లాగేసుకుంటారన్న ప్రచారం తమకు వ్యతిరేకంగా మారిందని కాటసాని అభిప్రాయపడ్డారు. కేవలం పది రోజుల్లోనే సీన్ మారిపోయిందని అన్నారు. ఇసుక పాలసీ కూడా వైసీపీకి నష్టం కలుగజేసిందని తెలిపారు. ముఖ్యంగా... జగన్, అధికారులు తమ మాట వినుంటే ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని, ఎన్నికల్లో గెలిచేవాళ్లమని కాటసాని విచారం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌కు అభినందనలు - జనసేన నాయకులు



దువ్వూరు, సూర్య న్యూస్ :మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యునిగా గెలుపొందిన పుట్టా సుధాకర్ యాదవ్ ను మైదుకూరునియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య కలిసి అభినందనలు తెలిపారు. ఆదివారం పొద్దుటూరు పట్టణంలోని పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహంలో నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం సుధాకర్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ, జయరామ్, ముద్దం రమణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు బైకు ర్యాలీ

### -మోడీ పేరు మీద చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం, సూర్య వాస్తవం: ప్రదాన మంత్రిగా నరేంద్ర మోడీ 3వ సారి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా సింహాద్రిపురంలో బిజెపి నాయకులు ఆదివారం బైకు ర్యాలీ లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి ,ప్రకాష్ రెడ్డి, జంగంపల్లి గోపి నాయుడు, నల్లయ్య, లు నిర్వహించారు.అంతకు ముందు చౌడేశ్వరి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఆనందంలో సింహాద్రిపురం పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ చెప్పిన హామీలను అన్నిటిని నెరవేర్చడంతో ప్రజలు మళ్లీ ఆయననే ఎన్నుకోవడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమం లో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల పక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

నంద్యాల,సూర్య వాస్తవం: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా,శాంతియుతంగా, విజయవంతంగా ముగిసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఏర్పాటైన జిల్లా అయినప్పటికీ, తగినంత సమర్థవంత సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, గత అనుభవం లేకపోయినా సరే సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా ముగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు సహకరించిన ప్రజలు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.

# రామోజీరావుకు ఘన నివాళులు అర్పించిన - ఏపియంపిఏ



జగ్గయ్యపేట, 9 జూన్(సూర్య వాస్తవం ) : అక్షర సూర్యుడుగా పేరు గాంచి, తెలుగు రాష్ట్రాల కీర్తిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మీడియా రంగంలో రారాజు రామోజీరావు హఠాత్ మరణానికి చింతిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ మీడియా అసోసియేషన్ (ఏపియంపిఏ) జగ్గయ్యపేట కమిటీ వారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నగా, ఏపియంపిఏ జగ్గయ్యపేట అధ్యక్షులు కాకరపర్తి రమేష్, కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు, బుడ్డి నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మెటికల శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు బి. రాంబాబు, బి. యశ్వంత్, టి. రాంబాబు, వై. రాకేష్, బి. సురేష్, టి. దుర్గారావు, యం ఉమా, డి. హరీష్, శివరామకృష్ణ, శ్రీ రామ్ సింగ్, వెంకట్రావు, జహంగీర్, నాగార్జున, డి. శ్రీనివాసరావు, రామకృష్ణ, యల్. శ్రీనివాసరావు, ఆరుద్ర రమేష్, మర్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ విజయోత్సవ సంబరాలు



బద్వేలు, సూర్య వాస్తవం: రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయ డంకా మోగించడంతో బద్వేలులో జిల్లా తెలుగు యువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిద్ధవటం రోడ్ లోని మసీదు రూములలో కేకును కోసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా దాదన భూపాల్ రెడ్డి హుస్సేన్ పీరా పాల్గొన్నారు ఈ సందర్భంగా జహంగీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజలు వైసిపి అరాచక పాలనకు అంతం పలికారన్నారు విడిపోయిన నవ్యాంధ్రప్రదేశ్ తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని 175 సీట్లకు గాను కూటమికి 164 సీట్లు సాధించి పెట్టారన్నారు ప్రజల నమ్మకం మరో ఐదేళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటూరు నరసింహారెడ్డి, బి కోడూరు టిడిపి నాయకులు షేక్ ముస్తఫా ముని రెడ్డి, కె వి సుబ్బారెడ్డి, వడ్లపూడి నాగభూషణం, రమణయ్య, జేటీ చారి. పుష్పరాజు. రాజ్ కుమార్. మహబూబ్ బాషా, గౌస్ ఎస్ ఎం ఆర్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన తోట వారి కుటుంబ సభ్యులు



దువ్వూరు, సూర్య న్యూస్ : మైదుకూరు శాసనసభ్యులుగా గెలిచిన పుట్టా సుధాకర్ యాదవ్ ను కలసి అభినందనలు తెలిపిన తోట గుర్రప్ప తోట సురేష్ కుటుంబ సభ్యులు, ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ స్వగృహంలో దువ్వూరు మండల టిడిపి నాయకులు సుబ్రమణ్యశ్వర గోడన్ ,లక్ష్మి సుబ్రమణ్యం ఫెర్టిలైజర్స్ ల అధినేత తోట గుర్రప్ప, తోట సురేష్ కుటుంబ సభ్యులు కలిసి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే ని కలిసిన వారిలో తోట గురు స్వామి, గురువిష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను కలిసిన సర్పంచ్ చీమల.లక్ష్మీదేవి

ఖాజీపేట , సూర్య వాస్తవం: మైదుకూరు శాసనసభ్యులు పుట్టా.సుధాకర్ యాదవ్ ను ఆదివారం రోజున బ్రహ్మంగారిమఠం మండలంకు చెందిన మల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిలమల.లక్ష్మీదేవి మరియు సర్పంచ్ భర్త మల్లెపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుడు చిలమల.నారాయణ పొద్దుటూరు లోని మైదుకూరు శాసనసభ సభ్యుడు పుట్టా.సుధాకర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



చెన్నూరు, సూర్య వాస్తవం: కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్త కృష్ణ చైతన్య రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలం లోని ముండ్లపల్లి టిడిపి నాయకులు అల్లాడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టడం జరిగింది, ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలందరికీ తెలియజేయడంతో, వారందరూ నారా చంద్రబాబు నాయుడు నమ్మి టిడిపి కి పట్టదు కట్టడం జరిగిందన్నారు, అదేవిధంగా కమలాపురం నియోజకవర్గంలో పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం జరిగిందని వారు తెలియజేశారు, రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అందుకే జనసేన, బిజెపి, టిడిపి కూటమిని ప్రజలు విశ్వసించారు కాబట్టే ఇంతటి అపారమైన మెజారిటీ ఇవ్వడం జరిగిందన్నారు, అనుభవజ్ఞులు, అపార పరిజ్ఞానం కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు కాబట్టి ఆయన నేతృత్వంలో, అటు పోలవరం కానీ, ఇటు రాజధాని కానీ అన్ని విధాల రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తాటిగొట్ల వెంకటసుబ్బారెడ్డి( బుజ్జన్న), యూనిటీ ఇన్చార్జి ముండ్ల శ్రీనివాసుల రెడ్డి , ఐటీడీపీ యమల మణికంఠ ,మాదిరెడ్డి చరనీస్ రెడ్డి, అబ్దుల్, సుబ్బారెడ్డి బండి, మీగడ శివారెడ్డి, పొట్టిపాటి తిరుపాల్రెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లయ్య, వెంకటయ్య, బుక్కన తిలక్, జంగిటి సుబ్బరాయుడు మహిళలు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ స్వపరిపాలనకు మూడోసారి పట్టం



లక్కిరెడ్డిపల్లె, సూర్య న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన స్వపరి పాలనకు ప్రజలు మళ్లీ మూడోసారి ప్రధానమంత్రిగా పట్టం కట్టారని బిజెపి టిడిపి జనసేన కూటమి నాయకులు కృష్ణ డాక్టర్ షఫీ నాయక్, ఆరిపుల్ల లు పేర్కొన్నారు.నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి ప్రమాణ స్వీకార సందర్భంగా ఆదివారం స్థానిక వినాయకుడి గుడి వద్ద కేక్ కట్ చేసి కూటమి సంబరాలు చేసుకున్నారు. అలాగే రాయచోటి శాసనసభ్యుడు మండపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి రావాలని జంగ్రపల్లెకుచెందిన ఎల్ఐసి ఏజెంట్ అంకన్న ,బట్టల చంద్రశేఖర్ ఈశ్వరయ్య లు గుడిలో పూజలు చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రజలకు మంచి పరిపాలన అందిస్తారని ఇక రాబోయే కాలం పది సంవత్సరాలలో వీరిద్దరే కేంద్ర రాష్ట్రాలలో కొనసాగుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు జై చంద్ర నాయుడు, కావలి ఆంజనేయులు, జై చంద్రారెడ్డి, చంద్రశేఖర్,శ్రీనివాసులు,ఆర్.రంగయ్య, వెంకటరమణ,బాబు,రామచంద్ర, గోవింద వెంకటేశు, వెంకటకృష్ణ, మెడికల్ స్టోర్ స్వామి ఆంజనేయులు ఖాదరవల్లి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వ ధ్యేయం

## లక్కిరెడ్డిపల్లె ప్రజల రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె , సూర్య వాస్తవం: ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంత రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ధ్యేయమని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బి.ఎర్రగుడి పంచాయతీలో పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి బి.ఎర్రగుడి గ్రామానికి టపాసులు బ్యాండ్ వాయిద్యాలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె ప్రజలు ఎంతో ఆదరించారని ఎల్లవేళలా అందుబాటులో ఉండి లక్కిరెడ్డిపల్లె ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఏ కష్టం వచ్చినా వెంట ఉండి అన్ని విధాల ఆదుకుంటామని రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.లక్కిరెడ్డిపల్లె మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎంత అభివృద్ధి చేయాలో అంత అభివృద్ధి చేస్తామన్నారు.మండలంలోని పాలెం గొల్లపల్లి పందిళ్ళ పల్లె, కస్తూరి రాజు గారి పల్లి, దప్పేపల్లి గ్రామాలలో గ్రామీణ రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని వీటిని తొందరలో పనులు ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాల వారిగా ప్రజలు పరిచయాలు చేసుకొని రాంప్రసాద్ రెడ్డిని గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ యూత్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ రెడ్డి, మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ మదన్మోహన్,మండల యూత్ ప్రెసిడెంట్ ఆరిఫ్ సీనియర్ నాయకుడు సిద్ధక వెంకటరామిరెడ్డి, రాజంపేట పార్లమెంటు డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, సర్పంచ్ లక్ష్మీనారాయణ,రజాక్, వెంకటరమణ రంగారెడ్డి చిన్నపరెడ్డి పేరయ్య ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం

## – అంబరానంటిన బిజెపి కార్యకర్త ల సంబరాలు



చెన్నూరు, సూర్య వాస్తవం మూడవసారి భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భాన అలాగే శ్రీ హనుమాన్ జయంతిని శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకుని మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ హనుమాన్" 15 అడుగుల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి నాయకత్వంలో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయు శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలు, చేస్తున్న సంక్షేమ అభివృద్ధి నే బిజెపికి శ్రీరామరక్ష అని వారు తెలిపారు, అన్ని వర్గాల ప్రజలకు బిజెపి అండగా ఉండి, వారి అభ్యున్నతికి ఎంతో దోహద పడిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమలపురం బీజేపీ కో కన్వీనర్ టీ. ఏ.భరత్ రెడ్డి , జిల్లా బీజేవైయమ్ జనరల్ సెక్రటరీ బి. వీర ప్రతాప్ రెడ్డి , మండల బీజీపీ నాయకులు లోమడ శివా రెడ్డి, ఖాశీ విశ్వనాథ్, ఖాశి,ఖాసిమ్, బీ. శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా

దువ్వూరు, సూర్య వాస్తవం: గడ్డం భాగ్యలక్ష్మీ అను నేనుఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి మరియు సంక్షేమం కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాసినామా చేసినట్లు, రాజీనామా పత్రాన్ని ఫాక్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సంక్షేమ శాఖ కార్యదర్శి అనంత రాముకు పంపినట్లు గడ్డం భాగ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మన రాష్ట్రంతో ఉన బిసి కులలలో పత్రకుల వారిని ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. 2023 సంవత్సరం జనవరి 21 వ తేదీన ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి మరియు సంక్షేమం కార్పొరేషన్ డైరెక్టర్ గా రెండవసారి గడ్డం భాగ్యలక్ష్మి అను నాకు అవకాశం కల్పించడం జరిగింది. ఇందుకు సహకరించిన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి,శెట్టిపల్లె నాగిరెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్సీఏ కూటమి అధికారంలోకి వచ్చిన కారణంగా కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజానామా చేస్తున్నానుఅని భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమేష్ పాల్గొన్నారు.4



# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బా రెడ్డి డిమాండ్




కడప ప్రత్యేక ప్రతినిధి, సూర్య న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంక్షే మ బోర్డును పునరుద్ధరించాలని, అలాగే పెండింగులో ఉన్న క్లెయి మలను వెంటనే విడుదల చేయాలని, దేశ వ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కడప కడప నగరంలోని చిలకల బావి దగ్గర వున్న హెూచిమెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కొత్త ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2013లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశారన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించారన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆకలి చావులకు, అప్పు లకు కారకురయ్యారన్నారు. సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా రూ.16వందల కోట్లు తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారన్నారు. బోర్డులోని సభ్యులకు క్లెయిమ్లు చెల్లించ కుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారన్నారు. ఇప్పటి వరకు 40వేల వరకు క్లెయిమ్లు పెండింగులో ఉన్నా ఇంత వరకు ఏ ఒక్కరికీ నయాపైసా చెల్లించ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు పనిలో ఉండగా కింద పడి దెబ్బలు తగలడమో లేక మృతి చెందినా, ఆసుపత్రి పాలైనా కూడా పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న, జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగేశ్వరరావు , రామాంజనేయులు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ భాస్కరరెడ్డిని కలిసిన వికలాంగుల నెట్ వర్క్ నాయకులు



పులివెందుల అర్బన్ , సూర్య న్యూస్ : హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఉంటున్న పులివెందుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వైయస్ భాస్కరరెడ్డిని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు కలిసి, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి వారితో మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా, వైఎస్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు నిరుపేదలకు, వికలాంగులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవాకార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తారని, ఎవరూ అధైర్యపడవద్దని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. తనను కలవడానికి హైదరాబాద్ వచ్చిన దివ్యాంగులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి క్షేమసమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ని కలిసి యోగక్షేమాలు విచారించారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, లింగాల మండల వికలాంగుల సమాఖ్య కార్యదర్శి కర్ణపాపయ్యపల్లె రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి చవిచూశాక లోపాల వివరణ



అమరావతీ, సూర్య వాస్తవం: ఇటీవల ఏపీలో జరిగిన ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి గెలిచి అధికారంలోకి వచ్చింది. వైసిపి ఊహించని స్థాయిలో చేదు ఫలితాలను చవిచూడాల్సి వచ్చింది. 175 స్థానాలకు గాను కేవలం 11 స్థానాల్లో మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు గెలిచారు. దీంతో ప్రతిపక్ష హెూదా కూడా వైసిపి కోల్పోయింది. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువయ్యామని , పెద్ద ఎత్తున ఏపీలో సంక్షేమ పథకాలు అమలు చేశామని, 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్ని దాదాపుగా అమలు చేశామని, మళ్లీ రెండోసారి విజయం దక్కుతుందని వైసిపి అధినేత జగన్ భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. చాలా చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి కొత్తవారికి అవకాశం ఇచ్చారు. సామాజిక వర్గాల సమన్యాయం పేరుతో భారీగా అభ్యర్థుల మార్పు చేర్పులు చేపట్టారు.ఐప్యాక్ సంస్థ అందించిన రాజకీయ వ్యూహాలను అమలు చేశారు. అయినా అవేమీ వైసీపీకి వర్కౌట్ కాలేదు. ఇక ఎన్నికల ఫలితాలు వెలువడిన దగ్గర నుంచి వైసిపి నేతలు సమీక్షలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కొంతమంది వైసిపి నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు, మాజీ మంత్రులు ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తూ పార్టీ అధినేత తీరుపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం రాజానగరం వైసిపి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఓటమి కి గల కారణాలను వివరిస్తూ జగన్ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. జగన్ కొంతమంది అధికారులను గుడ్డిగా నమ్మారని ,అందుకే వైసిపి ఓడిపోయిందని అన్నారు.. ముఖ్యంగా ధనుంజయ రెడ్డి లాంటి అధికారుల వల్ల వైసీపీకి ఈ పరిస్థితి వచ్చిందని జక్కంపూడి రాజా మండిపడ్డారు. ఇక మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా వైసిపి వైఫల్యాలపై మాట్లాడారు.వాలంటీర్ వ్యవస్థ విఫలం కావడంతో నే ఈ ఫలితాలు వచ్చాయని అన్నారు. తాజాగా మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా జగన్ వైఫల్యాలపై స్పందించారు. జగన్ కొంతమంది అధికారులను గుడ్డిగా నమ్మడం వల్లే వైసిపి ఓడిపోయింది అంటూ వ్యాఖ్యానించారు. ఐపాక్ సంస్థ వాలంటీర్ వ్యవస్థ వల్ల వైసీపీ ఓడిపోయిందని కొట్టు సత్యనారాయణ అన్నారు ఆఫీసులో కూర్చుని ఏపీ రాజకీయాలను ఐ ప్యాక్ సంస్థ శాసించే ప్రయత్నం చేసిందని, అసలు గ్రౌండ్ రిపోర్ట్ వాళ్లకు తెలియదని, ఐ ప్యాక్ సంస్థ ఒక పనికిమాలిన సంస్థ అంటూ కొట్టు సత్యనారాయణ విమర్శించారు. వీటితోపాటు మరికొంతమంది వైసిపి నాయకులు బహిరంగంగా జగన్ అప్పటి నిర్ణయాలను తప్పుపడుతూ బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎదురుకాల్పులు

రాయపూర్, సూర్య వాస్తవం: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోమారు తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్ పూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గోబెల్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు... మావోయిస్టులు ఎదరుపడ్డారు. దీంతో రెండు వర్గాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్ లో.. ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతిచెందినవారు నారాయణ్ పూర్, దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లా వాసులుగా పోలీసులు అధికారులు గుర్తించారు. సంఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధ సమాగ్రి, తుపాకులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్ కౌంటర్ కొనసాగుతోందని నారాయణపూర్ పోలీస్ సూపరింటెండెంట్ ప్రభాత్ కుమార్ చెప్పారు. శుక్రవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ డీఆర్‌జీకి చెందిన ముగ్గురు జవాన్లను గాయపడ్డారు. వారిని ఈస్ట్ బస్తర్ డివిజన్ పరిధిలోని గోబెల్ ప్రాంతం నుంచి విమానంలో ఆస్పత్రికి తరలించారు. మే 25న బీజాపూర్‌లోని జప్పెమార్క, కమ్‌కనార్ అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు.

# తొలకరి రాకతో అరక పట్టిన రైతన్న



పులివెందుల రురల్, సూర్య న్యూస్ : అదిగో ఇదిగో అంటూనే ఏడాది కాలం పూర్తయింది. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడం వీటి ప్రభావం వల్ల కాసిన్ని చినుకులు రావడం, పంట పొలాలు పదునెక్కడం అన్ని రైతన్నకు అనుకూలించాయి. ఎరువాక సేద్యలకు సమయం కూడా ఆసన్నమైంది. ఇంకేముంది ఏరువాక సాగారో అన్నో చిన్నన్న అన్న పాట గుర్తుకు వస్తోంది. తొలకరి చినుకులు రావడంతో ఏరువాక సేద్యాలపై అన్నదాతలు దృష్టి సారించారు. అక్కడక్కడ దుక్కులకు రైతన్నలు ఉపక్రమించారు. ప్రకృతి అనుకూలించి, సకాలంలో వర్షాలు వస్తే అన్నదాతకు అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదు. పక్షం రోజుల్లో ఎరువాక పౌర్ణమి రానుంది. ఈలోపు సేద్యాలు పూర్తిచేసుకుని ఏరువాక పౌర్ణమి పర్వదినంలా జరుపుకోవడం రైతన్నలకు అలవాటు. శ్రావణమాసం, కార్తీక మాసం, మాఘ మాసం వచ్చే పౌర్ణమి తరహాలోనే మృగశిర కార్తె లో వచ్చే పౌర్ణమి ఏరువాక పౌర్ణమి అని పిలుస్తారు. ముఖ్యంగా రైతులు ఈ పౌర్ణమి పై మొగ్గు చూపుతారు. ఇక్కడి నుంచి రైతన్నకు ఆదాయ వ్యయాలు ప్రారంభమవుతాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నడంతో రైతులు కూడా హుషార్ అవుతున్నారు. వాతావరణం అనుకూలించడంతో అన్నదాతలు క్షణం తీరిక లేకుండా పొలం గట్లవైపు పరుగులు తీస్తున్నారు. ఈ సీజన్ లో వివిధ రకాల పంటలు సాగు చేయడం రైతన్నలకు పరిపాటి. ఈపాటికి వ్యవసాయ పరికరాలు కూడా సిద్ధం చేసుకున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు వేరుసెనగను ప్రధాన పంటగా భావించేవారు. విపరీతమైన ఖర్చు రావడంతో లాభం లేదనుకున్న రైతులు వేరుశనగ సాగుకు స్వస్తి పలుకుతున్నారు. ఏదో 10 శాతం మంది రైతులు మాత్రమే వేరుశనగ సాగు పట్లమొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వేరుశనగకు ప్రత్యామ్నాయంగా పత్తిసాగుపై రైతుల దృష్టి సారించారు.. ఆ మేరకు పత్తి వంట సాగించారు. ప్రభుత్వం కూడా వేరుశనగ సాగు చేసే రైతులకు40 సబ్సిడీతో రాయితీ విత్తన కాయలను అందజేస్తోంది. కానీ రైతులు మాత్రం 70 నుంచి 80శాతం మంది రైతులు ప్రత్యామ్నాయ పంటలు వైపే మొగ్గు చూపుతున్నారు. ఏది ఏమైనా సర్వం ఎదురొడ్డి ఖరీఫ్ లో అడుగుడుతున్న రైతన్నకు ప్రకృతి అనుకూలించాలని ఆశిద్దాం.



# కారణజన్ముడు రామోజీరావు



ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం: స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం దివంగత రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా రామోజీరావు చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల వేశారు. అనంతరం ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామోజీ రావు పరిపూర్ణ పురుషుడని, తన సునిశిత మేధా సంపత్తి, కఠోర శ్రమతో సాహిత్య, సమాచార, సాంకేతిక, వ్యాపార, సినిమా మొదలైన రంగాలలో ధృవతారగా వెలిగారు.లాభాపేక్ష లేకుండా తెలుగు వెలుగు, బాల భారతం వంటి మాసపత్రికలు నడిపారని గుర్తు చేశారు. మయూరి, ప్రతిఘటన వంటి సందేశాత్మక సినిమాలు నిర్మించడం వారి వ్యక్తిత్వానికి అద్దం పడతాయన్నారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మితభాషి, స్నేహశీలి, నిరాడంబరుడు అయిన రామోజీరావు తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు ఓబులరెడ్డి రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కూరపాటి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ కోశాధికారి భోగా గంగాధర్ ఉపాధ్యక్షులు సాయికుమార్ జిల్లా అధ్యక్షుడు బత్తల వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు జింకా శేఖర్, అధ్యాపకులు నాగేంద్ర రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, భాగవతార్ యడవల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు సేవలు వెలకట్టలేనివి..... సూర్య వాస్తవం యాజమాన్యం



అనంతపురం క్రైం సూర్య న్యూస్: తెలుగు భాషకు రామోజీరావు చేసిన సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు సూర్య వాస్తవం యాజమాన్యం ఎడిటర్ ఇర్షాద్, ప్రత్యేక ప్రతినిధి ఎన్ .ఆరిఫ్ అలీ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ .....ఈనాడు అధినేత రామోజీ రావు లేరన్న వార్త తెలుగు జాతిని శోకసంద్రంలో ముంచిందన్నారు.. పాత్రికేయ రంగం పై చెరగని ముద్ర వేసిన ఈనాడు అధినేత రామోజీ రావు లేరనే వార్త ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తోందన్నారు.. సినీరంగంలో కూడా ఎంతోమంది సామాన్య కళాకారులను పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తి రామోజీరావు..ఈ విధంగా తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన రామోజీ రావు లేరన్న దుర్వార్త తెలుగు జాతిని శోకసంద్రంలో ముంచి వేసిందన్నారు.

# రాజీలేని జీవితం గడిపిన రామోజీ

## -మాజీ ఎంపి ఉండవల్ల అరుణ్ కుమార్ వ్యాఖ్య

రాజమండ్రి,సూర్య వాస్తవం: భారతదేశంలో రామోజీరావు అంత పలుకుబడి ఉన్న వ్యక్తిని తాను మరెక్కడా చూడలేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. రామోజీరావు మరణం బాధాకరం అని, కుటుంబానికి ప్రగాడ సానుభూతి అని తెలిపారు. ఆయన ఎవరితోని రాజీ పడకుండా పూర్తి జీవితం గడిపారన్నారు. ఆయనను కలుద్దామని చాలాసార్లు ప్రయత్నం చేశాను కానీ సాధ్యం కాలేదన్నారు. రామోజీరావు ఏ రంగంలోకి ప్రవేశించినా ఒక సెలబ్రిటీ స్థాయికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు. రామోజీరావుపై ఆర్థిక పరమైన ఆరోపణలు చేసి ఆయనపై కోర్టుల్లో పిటిషన్లు వేసింది ఉండవల్లి అరుణ్ కుమార్. ఈ సంస్థ చట్టపరమైన నిబంధనలు పాటించడం లేదంటూ ఉండవల్లి అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ హోదాలో పలు కేసులు వేశారు. డిపాజిట్ల సేకరణ ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా సాగిందని ఉండవల్లి ఆరోపణ కాగా, అందరికీ డిపాజిట్లు తిరిగి చెల్లించామని మార్గదర్శి స్పష్టం చేసింది. మార్గదర్శి చిట్ ఫండ్స్ ద్వారా డిపాజిట్లు సేకరించకూడదని.. అయినా సేకరించారని ఆయన కేసులు వేశారు. ఆ కేసుల కారణంగా ఈటీవీ మీడియా నెట్ వర్క్ లో ఇతర రాష్ట్రాల్లో విస్తరించిన వ్యాపార సామ్రాజ్యాన్ని అమ్మేసి డిపాజిట్లు చెల్లించేశారు. తాను ఎంపీగా దిగిపోయినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలో లేనప్పటికీ, ఉండవల్లి అరుణ్ కుమార్ మాత్రం నిరంతరం ఆ కేసును కొనసాగిస్తూ వచ్చారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా ఏపీ సీఐడీ కూడా మార్గదర్శిపై కేసు పెట్టి, రామోజీ రావును విచారించింది. మీడియా ద్వారా తమను ఇబ్బంది పెడుతున్నారన్న ఉద్దేశంతోనే ఉండవల్లి ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్ ఇబ్బంది పెట్టారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పుడు ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా రామోజీరావును ప్రశంసిస్తున్నారు. ఆయన దేనికీ లొంగలేదని.. టైగర్‌గానే చనిపోయారని అంటున్నారు.

# గుంటూరు లోక్ సభ స్థానంలో టీడీపీ అభ్యర్థిగా పెమ్మసాని ఘనవిజయం

## వృత్తి రీత్యా వైద్యుడైన పెమ్మసాని చంద్రశేఖర్ • అమెరికాలో అదిరిపోయే ట్రాక్ రికార్డు
## ఏపీలో అనేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు • చంద్రబాబు పిలుపు మేరకు రాజకీయాల్లోకి రాక



గుంటూరు (సూర్య వాస్తవం) : ఇటీవలి సార్వత్రిక ఎన్నికలు టీడీపీకి ఒక తీపి గుర్తుగా నిలిచిపోతాయి. అసెంబ్లీ ఎన్నికల్లోనూ, లోక్ సభ ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. ముఖ్యంగా, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి ఎన్నారై కూడా పోటీ చేసిన తొలిసారే బ్రహ్మాండమైన విజయం సాధించారంటే టీడీపీ గాలి ఏ రేంజిలో వీచిందో అర్థమవుతుంది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఘనవిజయం అందుకున్నారు. పెమ్మసానికి 3.44 లక్షల ఓట్ల భారీ మెజారిటీ లభించింది. దాంతో అందరి దృష్టి ఈ యువనేతపై పడింది. ఆయన గురించి తెలుసుకునేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ స్వస్థలం ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామం. సాంబశివరావు, సువర్చల దంపతులకు 1976 మార్చి 7న జన్మించారు. పెమ్మసాని కుటుంబానికి మొదట్లో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉండేది. కాలక్రమంలో ఆయన తండ్రి సాంబశివరావు నరసరావుపేటలో హోటల్ తెరిచి నిలదొక్కుకోవడంతో, పెమ్మసాని కుటుంబం అక్కడే స్థిరపడింది. నరసరావుపేటలో 'మాధురి' సాంబయ్య అంటే తెలియనివాళ్లు ఉండరు. ఇక, పెమ్మసాని చంద్రశేఖర్ పదో తరగతి వరకు నరసరావుపేటలోనే చదువుకున్నారు. గుంటూరులో ఇంటర్ పూర్తి చేశారు. పెమ్మసాని చదువులో ఎప్పుడూ ముందుండేవాడు. డాక్టర్ కావాలని కలలు కన్న పెమ్మసాని చంద్రశేఖర్ ఎంసెట్ లో అదరగొట్టాడు. 1993-94లో 60 వేల మంది ఎంసెట్ రాస్తే, పెమ్మసాని 27వ ర్యాంక్ సాధించడం అతడి ప్రతిభకు నిదర్శనం. అనంతరం హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజి నుంచి ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు. దాంతో పెమ్మసాని చంద్రశేఖర్ డాక్టర్ అయ్యారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన పెమ్మసాని పెన్సిల్వేనియోలోని జీసింజర్ మెడికల్ కాలేజీ నుంచి పీజీ, ఇంటర్నల్ మెడిసిన్ పట్టాలు అందుకున్నారు. పీజీలో అత్యధిక మార్కులతో కాలేజి టాపర్ గా నిలిచారు. వరుసగా రెండేళ్ల పాటు కాలేజి అవార్డులు అందుకున్నారు. ఆ తర్వాత జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీలోని సినాయ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్ గానూ, వైద్యుడిగానూ ఐదేళ్ల పాటు సేవలందించారు.

### తనలాగా ఇతరులు కష్టాలు పడకూడదని...

అమెరికాలో వైద్య సేవలు అందించేందుకు లైసెన్సింగ్ పరీక్షలోనూ ఉత్తీర్ణుడయ్యారు. ఈ పరీక్ష కోసం సన్నద్ధమయ్యే సమయంలో పెమ్మసాని అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. సరైన మెటీరియల్ లేక, వసతి సదుపాయాలు దొరక్క అనేక ఇబ్బందులు పడ్డారు. అయితే, అమెరికాలో మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్ (యూఎస్ఎంఎల్ఈ) కోసం వచ్చే విదేశీ విద్యార్థులు తనలాగా కష్టాల పాలవకూడదని భావించిన పెమ్మసాని... ట్రైనింగ్ మెటీరియల్ ను అంతా కలిపి ఒకే పుస్తకంగా రూపొందించారు. ఆ పుస్తకం ధరను కూడా నామమాత్రంగానే నిర్ణయించారు. ఈ పుస్తకం అమెరికాలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు ఒక విలువైన ఆస్తిగా మారింది. అప్పటికి పెమ్మసాని చంద్రశేఖర్ వయసు కేవలం 25 ఏళ్లే. పెమ్మసాని పుస్తకంతోనే సరిపెట్టకుండా... 'యూఎస్ఎంఎల్ఈ' కోసం సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఆన్ లైన్ లో శిక్షణ ఇచ్చేందుకు 'యూ వరల్డ్' పేరిట ఓ వేదిక స్థాపించారు. దీనిద్వారా ఎంతోమంది విదేశీ విద్యార్థులు 'యూఎస్ఎంఎల్ఈ' గట్టెక్కేందుకు తోడ్పాటు అందించారు. 'యూ వరల్డ్' తో అమెరికా అంతటా పెమ్మసాని పేరు మార్మోగిపోయింది. ప్రస్తుతం 'యూ వరల్డ్' సంస్థ డాక్టర్ లైసెన్సింగ్ ఎగ్జామ్ శిక్షణ మాత్రమే కాకుండా... నర్సింగ్, ఫార్మసీ, ఫైనాన్స్, లా, కామర్స్, అకౌంటింగ్ రంగాల్లోనూ శిక్షణ ఇస్తోంది.

### పల్నాడులోనూ పెమ్మసాని సేవలు

కాలక్రమంలో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన మంచి మనసును చాటుకుంటూ, తన సేవలను మరింత విస్తరించారు. అమెరికాలో ఆరోగ్య బీమాలేని ఎన్నారైలకు తన పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ఈ ఫౌండేషన్ డాలస్ లో ఉంది. తాను పెరిగిన గడ్డపై మమకారంతో పల్నాడు ప్రాంతంలో 100 బోర్లు తవ్వించారు. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లు, మంచి నీటి ట్యాంకులు నిర్మించారు. 2010 నుంచే ఆయన రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అంతేకాదు పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం సమయంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద అనేక రకాల సేవలు అందించారు.

### వెతుక్కుంటూ వచ్చిన అవార్డులు, సభ్యత్వాలు

అమెరికాలో ఉన్నప్పుడు పెమ్మసానిని పలు అవార్డులు వరించాయి. 2020లో నార్త్ టెక్సాస్ ఏరియాలో ఆంట్రప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్ సౌత్ వెస్ట్ రీజియన్ అవార్డు లభించింది. ఏఎస్ యూ-జీఎస్వీ 150 సమ్మిట్ పురస్కారంతో పాటు, మీడియా సంస్థల నుంచి ఎన్నో అవార్డులు స్వీకరించారు. అమెరికాలో అనేక ప్రతిష్ఠాత్మక సంస్థలు ఆయనకు సభ్యత్వాన్ని ఆఫర్ చేశాయి. డాక్టర్ పెమ్మసాని ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ బిజినెస్ కౌన్సిల్ లో సభ్యుడిగా ఉన్నారు. భారత సంతతి అమెరికా వైద్యుల సంఘంలోనూ సభ్యత్వం ఉంది.

### చంద్రబాబు పిలుపుతో పొలిటికల్ ఎంట్రీ

ఇక, తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగంలో పెమ్మసాని చాలా చురుగ్గా కొనసాగుతున్నారు. తన ఆదాయంలో చాలా వరకు టీడీపీకి విరాళంగా ఇచ్చారు. అనేక సందర్భాల్లో పార్టీ కోసం నిధులు సేకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. పెమ్మసాని నిబద్ధతను గుర్తించిన టీడీపీ అధినాయకుడు చంద్రబాబు క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించారు. రాజకీయాల్లోకి రావడం, గుంటూరు టీడీపీ టికెట్ అందుకోవడం, భారీ మెజారిటీతో విజయం సాధించి, కేంద్రంలోనూ సహాయమంత్రి పదవిని అందుకోవడం చకచకా జరిగిపోయాయి. సహజంగానే డాక్టర్లు తమ వృత్తిలో ఉండేవారిని పెళ్లి చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా లేడీ డాక్టర్ శ్రీరత్న కోనేరును వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం పెమ్మసాని వయసు 48 ఏళ్లు.

# జగన్ లో అనూహ్య మార్పు సాధ్యమేనా?



అమరావతీ, సూర్య వాస్తవం : జగన్ కు భారీ ఓటమి ఒక గుణపాఠంగా మారుతోంది. తనకు ఎదురు లేదని భావించిన జగన్ ను జనం తిరస్కరించారు. సంక్షేమ జపం మాత్రమే తాము కోరుకోవటం లేదని తమ తీర్పుతో స్పష్టం చేసారు. సీఎం గా అన్ని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన స్థాయిలో కొన్నింటికి పరిమితం కావటంతో ప్రజాభిమానం కోల్పోయారు. 151 సీట్ల మెజార్టీతో గెలిపించిన ప్రజలే 11 సీట్లకు పడేసారు. దీంతో, జగన్ లో ఆలోచన మొదలైంది. మార్పు కనిపిస్తోంది. పార్టీ నేతలకు హామీ ఇచ్చారు. ఊహించని ఫలితంతో ఒక్క ఛాన్స్ అంటూ 2019లో జగన్ 151 సీట్లతో విజయం సాధించారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ చంద్రబాబును 23 సీట్లకు పరిమితం చేసారు. చిన్న వయసులో అంత మంచి ప్రజా మద్దతుతో అధికారం దక్కించుకున్న జగన్ పైన భారీ అంచనాలు కనిపించాయి. కానీ, జగన్ తప్పుల మీద తప్పులు చేసుకుంటూ వెళ్లారు. ప్రజాభిప్రాయం..కనీసం మంత్రివర్గంలో చర్చ కూడా లేకుండా రాజధాని మార్పు..మూడు రాజధానుల పేరుతో తొలి ఏడాదిలో సందిగ్ధతకు కారణమయ్యారు. న్యాయ సలహాలు కూడా పరిగణలోకి తీసుకోలేదు. ఫలితంగా రాజధాని లేని రాష్ట్రం చేసారనే ప్రచారం ఏపీతో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరిలో జగన్ పైన ఆగ్రహం పెంచింది. ఓటమి వెనుక కారణాలతో సంక్షేమం, బటన్లు నొక్కటం మినహా రాష్ట్ర భవిష్యత్ గురించి పెద్దగా మాట్లాడిన సందర్భాలు లేవు. సోషల్ ఇంజనీరింగ్ పేరుతో కొందరిని దగ్గర చేసుకొనేందుకు, మరి కొందరిని దూరం చేసుకున్నారు. నమ్మిన కోటరీ సలహాదారులు వాస్తవాలు జగన్ వద్దకు చేరకుండా భారీ నష్టానికి కారకులయ్యారు. జగన్ సీఎం అయ్యాక జనంతో దూరం అయ్యారు. తన పథకాలు, వాలంటీర్లతో తాను జనంతోనే ఉన్నట్లు భావించారు. పార్టీని పూర్తిగా విస్మరించారు. ఎమ్మెల్యేలకు అప్పాయింట్ మెంట్లు దొరకలేదు. కొందరి నేతలు అతి ప్రవర్తన..దూషణ పర్వం...దాడులు మరింత ఆగ్రహం పెంచాయి. చేసిన పనులు జగన్ చెప్పుకోలేక పోయారు. వ్యతిరేక ప్రచారం తిప్పి కొట్టడంలో విఫలమయ్యారు. ఉద్యోగుల విషయంలో సలహాదారు అతి ప్రవర్తన వారిని మొత్తానికే దూరం చేసింది.ఇక అందుబాటులోనే ఎవరు దూరం అయినా..తాను ఇచ్చే సంక్షేమంతో గెలుస్తాననే భ్రమలో జగన్ కనిపించారు. ఇక..ఫలితాల తరువాత జగన్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ప్రతిపక్ష పాత్ర కొత్తది కాదని చెప్పారు. ముందుగా పార్టీ కేడర్ పైన జరుగుతన్న దాడుల వేళ కేడర్ కు మద్దతుగా నిలవాలని సూచించారు. పార్టీ కార్యాలయం తాను ఉంటున్న పాత క్యాంపు ఆఫీసుకు మార్చాలని డిసైడ్ అయ్యారు. ఇక,తాను నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అందరం కలిసి ప్రజల కోసం నిలబడదామని పిలుపునిచ్చారు. ఓటమి కారణాలు ఏమైనా..భవిష్యత్ మనదే అంటూ భరోసా కల్పించారు. త్వరలో నియోజకవర్గాల ఇంఛార్జ్ లు, పార్టీ నేతలతో జగన్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# బాండ్లు సేకరిస్తున్న విశాఖ కార్పోరేషన్




విశాఖపట్టణం, (సూర్య వాస్తవం) : లోక్‌సభ ఎన్నికల ముందు కొద్దిగా మందగించిన బాండ్ మార్కెట్, ఇప్పుడు మళ్లీ రైజింగ్‌లో ఉంది. నేషనల్ మీడియా రిపోర్ట్స్ ప్రకారం, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు బాండ్లను జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. విశాఖపట్నంతో పాటు నాసిక్, కాన్పూర్, సూరత్, వారణాసి, ప్రయాగ్‌రాజ్ వంటి 6 పెద్ద నగరాల సివిక్ బాడీలు బాండ్ మార్కెట్‌లోకి అడుగు పెట్టబోతున్నాయి. ఇవన్నీ.. మునిసిపల్ బాండ్లు జారీ చేసి డబ్బు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని జాతీయ మీడియా వార్తలను బట్టి తెలుస్తోంది. ఈ మునిసిపల్ బాడీలు వచ్చే నెల (జులై 2024) చివరిలోగా మునిసిపల్ బాండ్లను జారీ చేయవచ్చు. దీనర్థం... వచ్చే నెలన్నర రోజులు బాండ్ మార్కెట్‌లో చాలా బిజీని మనం చూడబోతున్నాం. రిపోర్ట్స్‌ను బట్టి చూస్తే... బాండ్ల జారీ ద్వారా మునిసిపల్ కార్పొరేషన్లు 100 కోట్ల రూపాయల నుంచి 300 కోట్ల రూపాయల వరకు సేకరించే ఛాన్స్ ఉంది. బాండ్ల జారీని సింపుల్‌గా చెప్పాలంటే... మునిసిపల్ సంస్థలు పెట్టుబడిదార్ల నుంచి అప్పు తీసుకుంటాయి, ఆ మొత్తాన్ని నిర్ణీత కాలం తర్వాత వడ్డీతో కలిపి చెల్లిస్తాయి. బాండ్లు కొనేవాళ్లకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను మునిసిపల్ కార్పొరేషన్లు ఆఫర్ చేయబోతున్నట్లు సమాచారం. బాండ్ ఇష్యూలపై పెట్టుబడిదార్లకు 7.9 శాతం నుంచి 8.3 శాతం వరకు వడ్డీ లభించొచ్చు.మునిసిపల్ కార్పొరేషన్లకు చాలా బాధ్యతలు ఉంటాయి. నగరాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కొనసాగించడానికి, ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి మునిసిపల్ కార్పొరేషన్లకు డబ్బు కావాలి. బాండ్ల జారీ ద్వారా ఆ డబ్బును సమీకరించడం వాటి ముందున్న మార్గాల్లో ఒకటి. గతంలో, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూడా బాండ్ల జారీ ద్వారా నిధులు సేకరించింది. దీంతోపాటు... అహ్మదాబాద్, భోపాల్, ఇండోర్, పుణె, లఖ్‌నవూ మునిసిపల్ బాడీలు కూడా 2017 నుంచి 2024 మార్చి మధ్యకాలంలో బాండ్లను ఇష్యూ చేశాయి. ఈ 6 మునిసిపల్ సంస్థలు కలిసి, ఈ ఏడేళ్లలో సుమారు రూ.3,000 కోట్లు సమీకరించాయి. ఇటీవల, వడోదర మున్సిపల్ కార్పొరేషన్ కూడా 'సర్టిఫైడ్ గ్రీన్ మున్సిపల్ బాండ్'లను జారీ చేసి రూ.100 కోట్లు సేకరించింది. ఈ డబ్బును మంచినీటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉపయోగిస్తుంది.ప్రస్తుతం, మునిసిపల్ కార్పొరేషన్లు ప్రారంభించే మునిసిపల్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి సంస్థాగత పెట్టుబడిదార్లకు మాత్రమే అనుమతి ఉంది. రిటైల్ పెట్టుబడిదార్లకు కూడా అవకాశం కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ దిశలో, గత సంవత్సరం విడుదలైన ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ బాండ్లు మొట్టమొదటివి. సోలార్ పవర్ ప్రాజెక్ట్ కోసం తీసుకొచ్చిన ఆ ఇష్యూలో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.244 కోట్లు సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్లు కూడా డబ్బును పెట్టుబడి పెట్టిన మొదటి మునిసిపల్ బాండ్ ఇష్యూ అదే.

# కల్పనా సోరెన్ వచ్చేశారు... జాగ్రత్త



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : సీఎం చంపాయి సోరెన్ గారూ, జాగ్రత్తగా ఉండండి... కల్పనా సోరెన్ వచ్చేశారంటూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే ఝార్ఖండ్ ముఖ్యమంత్రిని హెచ్చరించారు. మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది జనవరిలో మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ అయ్యారు. అప్పుడు ఆయన రాజీనామా చేయడంతో సతీమణి కల్పన సోరెన్‌కు అవకాశం దక్కుతుందని భావించారు. కానీ పార్టీ సీనియర్ నేత చంపాయి సోరెన్ ముఖ్యమంత్రి అయ్యారు.అయితే, ఇటీవల గాండేయ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో హేమంత్ సోరెన్ భార్య కల్పానా సోరెన్ విజయం సాధించారు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. చంపాయి సోరెన్ జాగ్రత్తగా ఉండండి... కల్పనా సోరెన్ వచ్చేశారని ఆయన పేర్కొన్నారు. రానున్న వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి అన్నారు. తద్వారా, మరికొన్నిరోజుల్లో జేఎంఎం పార్టీలో అంతర్గత కలహాలు మొదలవుతాయని పరోక్షంగా అన్నారు.

# అమిత్ షా నుంచి ఫోన్... ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి...?



న్యూఢి ల్లీ (సూర్య వాస్తవం) :తెలంగాణ బీజేపీ నేత, మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానం నుంచి గెలిచిన ఈటల రాజేందర్ పార్టీ అగ్రనేత అమిత్ షాను కలవనున్నారు. కేంద్ర క్యాబినెట్లో చోటు కోసం తెలంగాణ నుంచి దాదాపు అందరు ఎంపీలు ఆశలు పెట్టుకున్నారు. అయితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మోదీ క్యాబినెట్ లో చోటు దక్కింది. దీంతో ఈటల రాజేందర్ ఒకింత అసంతృప్తి చెందారని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో అమిత్ షా నుంచి ఆయనకు ఫోన్ కాల్ వెళ్లింది.అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను కలవాలని ఈటలకు సూచించారు. దీంతో కాసేపటి క్రితం ఈటల రాజేందర్ అసోం సీఎంను కలిశారు. కేంద్రమంత్రి పదవి ఆశించి భంగపడిన ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయమై హిమంత బిశ్వతో జరిగిన భేటీలో చర్చకు వచ్చినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈటల రేపు అమిత్ షాను కలిసిన అనంతరం ఈ అంశంపై స్పష్టత రానుంది.

# ఈ స్థాయికి వస్తానని నేను అస్సలు ఊహించలేదు: బండి సంజయ్



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : తాను ఈ స్థాయికి వస్తానని అస్సలు ఊహించలేదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. ఆయనకు మోదీ క్యాబినెట్లో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించిన మోదీకి, బీజేపీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములం అవుతామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు... ఆ తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను గెలిపించిన కరీంనగర్ ప్రజలు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉగ్రవాదుల కాల్పులతో లోయలో పడిన భక్తుల బస్సు... 9 మంది మృతి




న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : జమ్మూ కశ్మీర్ లో ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. ఇవాళ ఎన్డీయే ప్రభుత్వం మూడో పర్యాయం కొలువుదీరుతున్న తరుణంలో ఉగ్రవాదులు ఓ బస్సును లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. రియాసీ జిల్లాలోని శివఖోడి ఆలయానికి భక్తులు ఓ బస్సులో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. 9 మంది భక్తులు మృతి చెందారు. అయితే, వారు బుల్లెట్ గాయాలతో చనిపోయారా, లేక బస్సు లోయలో పడడం వల్ల చనిపోయారా? అనే అంశంపై స్పష్టత లేదు. ఈ ఘటనలో 33 మందికి గాయాలయ్యాయి. కాగా, ఘటన స్థలంలో అనేక ఖాళీ బుల్లెట్ షెల్స్ లభ్యమయ్యాయి.

# సినిమా

## సాదాసీదాగా కనిపిస్తున్న ఈ అమ్మాయి..
## ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్!




హీరోయిన్ కాదు.. నేను నటిని అనిపించుకోవాలని అనుకునేవాళ్ల సంఖ్య ఇప్పుడు పెరిగిపోయింది. హీరోయిన్ అంటే స్కిన్ షో చేయడం, పాటలలో డ్యాన్స్ చేయడం తప్ప ఏముంటుంది. అదే మంచి నటిగా పేరు తెచ్చుకుంటే కెరీర్ ఎక్కువకాలం కొనసాగుతోంది. అందుకే డీ గ్లామరైజ్డ్ పాత్రలకు కూడా సై అంటున్నారు కొంతమంది హీరోయిన్స్. తమ పాత్ర నిడివి తక్కువున్నా సరే ఇంపాక్ట్ ఉంటుందంటే చాలు సై అంటున్నారు. రెమ్యునరేషన్ తక్కువైనా నో ప్రాబ్లం అని తమ క్యారెక్టర్ బాగుండాలని మేకర్స్‌కు హింట్స్ ఇస్తున్నారు. చిన్న చిత్రాల్లో.. వచ్చిన అవకాశాలను సద్వినియోగ పర్చుకుంటూ వారెవ్వా అనిపిస్తున్నారు. ఇదిగో ఈ బ్యూటీ ఆ కోవకు చెందినదే. చేసిన చాలా సినిమాల్లో డీ గ్లామర్ పాత్రలు పోషించిన అమ్మడికి ఇప్పుడు అలాంటి పాత్రే అవార్డును తీసుకొచ్చింది. పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మాయిని గమనించారు కదా.. చూడటానికి చాలా సాదాసీదాగా ఉన్న ఈమె టాలీవుడ్ హీరోయిన్. ప్రియురాలు అనే మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ తెలుగమ్మాయి.. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, మా ఊరి పొలిమేర, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, విరూపాక్ష, పొలిమేర 2, ఓం భీమ్ బుష్ వంటి సినిమాల్లో నటించింది. అలాగే ఝాన్సీ, సైతాన్, దూత వెబ్ సిరీస్‌ల్లో మంచి పాత్రలు చేసింది. కానీ ఆమెకు మంచి గుర్తింపునిచ్చింది మాత్రం పొలిమేర మూవీనే. లక్ష్మి పాత్రలో సత్యం రాజేష్ భార్యగా నటించి ప్రశంసలు అందుకుంది. గతంలో చాలా చబ్బీగా ఉండే ఆమె.. సినిమాల కోసం నాజుగ్గా మారింది. ఆమె చేసినవి చాలా వరకు డీ గ్లామరస్ రోల్సే. ఆ పాత్రే ఆమెకు అవార్డును తెచ్చిపెట్టాయి. న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో కామాక్షికి అరుదైన గౌరవం దక్కింది. పొలిమేర 2లో పెర్ఫామెన్స్‌కు గానూ ఉత్తమ నటిగా అవార్డు వచ్చింది. పలు సినిమా ప్రాజెక్టులతో బిజీ అయిపోయింంది కామాక్షి.

## కలువ రేకుల వంటి కళ్లతో
## ఫిదా చేస్తున్న క్యూటీ..



అనిక సురేంద్రన్.. బేబీ అనిఖా అని కూడా పిలుస్తారు, మలయాళం, తమిళం మరియు తెలుగు చలనచిత్ర పరిశ్రమలలో తన పనికి ప్రసిద్ధి చెందిన భారతీయ నటి. చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఆమె కథ తుదారున్న, యెన్నై అరిందాల్, విశ్వాసం చిత్రల్లో నటించింది. నటనకు గానూ ఆమెకు అవార్డులు వచ్చాయి. ఆమె ఇటీవల తెలుగులో హీరోయిన్ గా కెరీర్ స్టార్ట్ చేసింది. రష్మిక మందన్న ఫేవరెట్ హీరోయిన్. పాస్తా, పొంగల్ అంటే చాల ఇష్టమని, ఇటాలియన్ వంటకాలు కూడా ఇష్టంగా తింటానని ఓ పాత ఇంటర్వ్యూలో తెలిపింది ఈ ముద్దుగుమ్మ. 2007లో చోటా ముంబై అనే ఓ మలయాళీ సినిమాతో సినీ అరంగేట్రం చేసింది. దీనికి 500 రూపాయల రెమ్యునరేషన్ తీసుకుంది. ఫోర్ ఫ్రెండ్స్, రేస్, 5 సుందరికల్ నయన, ఒన్నుమ్ మిందాతే వంటి మరికొన్ని మలయాళ చిత్రాలలో కనిపించింది ఈ వయ్యారి. 2014 సంవత్సరంలో అయ్యప్ప ధింతకా అనే ఓ తమిళ ఆధ్యాత్మిక మ్యూజిక్ వీడియోలో నటించి ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా దిగిన కొన్ని ఫోటోలను షేర్ చేసింది ఈ అందాల తార. వీటిని కాస్త కుర్రాళ్ల సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు.

## అందమే కాదు.. ఈ హీరోయిన్
## మనసు కూడా బంగారమే..



సినీ పరిశ్రమలో నటిగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో కష్టాలను, అవమానాలను ఎదుర్కొంటారు చాలా మంది తారలు. కానీ ఒక్క సినిమాతోనే ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకుంటారు. మరికొందరికి సినిమాలో సక్సెస్ రాకపోయినా సోషల్ మీడియాలో మాత్రం ఫాలోయింగ్ ఎక్కువగా ఉంటుంది. అందులో దర్శ గుప్తా ఒకరు. కోలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా ఇమేజ్ సొంతం చేసుకోవడానికి ఎక్కువగానే కష్టపడుతుంది ఈ బ్యూటీ. తమిళంలో రుద్ర తాండవం, ఓ మై ఘోస్ట్ అనే చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం రాలేదు. కానీ ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎలాంటి హడావిడి చేయకుండా.. సైలెంట్‌గా అనాథ శరణాయాల్లో బర్త్ డే జరుపుకుంది. అనాథ శరణాలయంలో పిల్లలకు అన్నదానం చేసింది. వారితో చాలా సేపు ముచ్చటించింది. పిల్లలతో కలిసి తను ఒక చిన్నారిగా మారి వారితో కలిసిపోయింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తల్లిలేని పిల్లలకు అందరూ తల్లులే.. ఇవాళ నా పుట్టిన రోజు దేవుడి బిడ్డలతో జరుపుకుంటున్నాను అని రాసుకొచ్చింది.

# ఆరోగ్యం

## ఈ ఆకులను సంజీవనిగా చెప్పొచ్చు..
## తరుచూ వాడితే పసిడివండి యవ్వనం మీ సొంతం..



నిత్యం మన చుట్టూ ఉండే కూరగాయలు, ఆకు కూరల్లో అనేక మెడిసిన్లు ఉంటాయి. ఆధునిక యుగంలో ఆకు కూరలు, కూరగాయలను తినేందుకు సుముఖం చూపకుండా అనేక వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు యువత. పుదీనా ఆకులు శరీరంలోని అనేక అనారోగ్య సమ స్యలకు దివ్యౌషధంగా పని చేస్తుంది. దీని వాసన మెదడులోని నరాలను, శ్వాసనాళాలను ఉత్తేజపరు స్తుంది. దీనిని ప్రకృతి ప్రసాదించిన నిత్యం అందు బాటులో ఉండే సంజీవినీ అని చెప్పవచ్చు. నిత్యం మన చుట్టూ ఉండే కూరగాయలు, ఆకు కూరల్లో అనేక మెడిసిన్లు ఉంటాయి. ఆధునిక యుగంలో ఆకు కూరలు, కూరగాయలను తినేందుకు సుముఖం చూపకుండా అనేక వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు యువత. పుదీనా ఆకులు శరీరంలోని అనేక అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పని చేస్తుంది. దీని వాసన మెదడులోని నరాలను, శ్వాసనాళాలను ఉత్తేజపరుస్తుంది. దీనిని ప్రకృతి ప్రసాదించిన నిత్యం అందుబాటులో ఉండే సంజీవినీ అని చెప్పవచ్చు. దీనిని ప్రతి రోజు ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా వేసవిలో పుదీనా వాడకం మరింత ప్రయోజనకరం అంటున్నారు వైద్య నిపుణులు. పుదీనా ఆకులలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి-6 లతోపాటు, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి మినరల్స్, ప్రోటీన్లు, ఫైబర్, కార్బోహైడ్రేట్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుదీనా నీటిని తాగితే శరీరానికి శక్తి లభించడమే కాకుండా చర్మ సమస్యలు తగ్గుతాయి. కళ్ళ కింద నలుపు తగ్గటానికి పుదీనాతో తయారు చేసిన లేపనం ఎంతో ఉపయోగపడుతుంది. పుదీనా ఆకులను మెత్తగా నూరి ముఖానికి రాసుకుంటే ముఖం కాంతివంతంగా ప్రకాశవంతంగా మారుతుంది. మన అందాన్ని పెంచటంలో కూడా పుదీనాది ప్రత్యేక స్థానం.

## స్పాట్ లెస్ బ్యూటీ కోసం నారింజ
## తొక్కలతో ఫేస్ మాస్క్..!




నారింజ తొక్కను విసిరిపారేస్తున్నారా..? అయితే, ఒకసారి ఇది తెలుసుకోండి.. మీ చర్మ సౌందర్యానికి ఆరెంజ్ తొక్కలు అద్భుతం చేస్తాయి. చర్మ సంరక్షణలో సహాయపడే అనేక పోషకాలు నారింజ తొక్కలో దాగి ఉన్నాయి. ఆరెంజ్ తొక్కలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మొదలైన వివిధ పోషకాలు నిండివున్నాయి. ఇవన్నీ చర్మానికి మేలు చేస్తాయి. ఆరెంజ్ తొక్కలో పాలీఫెనాల్స్, విటమిన్ సి ఉంటాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా మార్చడానికి, నల్ల మచ్చలను తొలగించడా నికి సహాయ పడుతుంది. ఆరెంజ్ తొక్కల పొడితో తయారు చేసిన ఫేస్ మాస్క్ వాడితే



ఎలాంటి ప్రయోజనాలో ఇప్పుడు తెలుసుకుందాం..నారింజ తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని అకాల వృద్ధాప్యం నుండి రక్షించడంలో ప్రయోజన కరంగా ఉంటాయి. ఆరెంజ్ తొక్కలో పాలీఫెనాల్స్, విటమిన్ సి ఉంటాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా మార్చడానికి, నల్ల మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. ఆరెంజ్ తొక్కను కొన్ని రకాల ఫేస్ ప్యాక్‌లు తయారు చేసుకుని వాడితే.. ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. నారింజలో విటమిన్ ఏ,సి, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. అలాగే నారింజ తొక్కల్లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది కొత్త కణాలు పుట్టేలా చేస్తుంది. చర్మంలో విష వ్యర్థాలు తొలిగేలా చేసి, స్కిన్ మెరిసేలా చేస్తుంది. నారింజ తొక్కలోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు మొటిమలను కలిగించే బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడతాయి. ఒక టీస్పూన్ నారింజ తొక్క పొడి, ఒక టీస్పూన్ పెరుగు కలిపి ప్యాక్ తయారు చేయండి. తర్వాత ఈ ప్యాక్‌ని మీ ముఖం, మెడకు అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండు లేదా మూడు సార్లు అప్లై చేయండి. ఇంట్లో నారింజ తొక్కను ఎండబెట్టి గ్రైండ్ చేయడం మంచిది. కానీ అలర్జీ సమస్యలు ఉన్నవారు ఆరెంజ్ పౌడర్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మర్చిపోకూడదు. నారింజ తొక్క పొడి, ఒక టీస్పూన్ అలోవెరా జెల్, ఒక టీస్పూన్ పసుపు పొడి, రెండు టీస్పూన్ల పాలు కలిపి ప్యాక్ తయారు చేసుకోండి. తర్వాత ఈ ప్యాక్‌ని మీ ముఖం మెడకు అప్లై చేయండి. 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండు లేదా మూడు సార్లు అప్లై చేయండి. రెండు టేబుల్ స్పూన్ల నారింజ తొక్కల పొడిలో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుని అరగంట పాటు పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత నీటితో శుభ్రంగా కడిగేసుకోండి.. ముఖంపై నల్లమచ్చలు పోయి.. కాంతి వస్తుంది. ఈ ఫేస్‌ప్యాక్‌లు మీ స్కిన్‌కి సెట్‌అవుతాయో లేదోమీ స్కిన్ స్పెషలిస్టును అడిగి ట్రై చేయటం మంచిది.

# క్రీడలు

## అల్టిమేట్ ఫైటింగ్
## ఛాంపియన్‌షిప్‌లో పూజ సెన్సేషన్..




అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (యూఎఫ్‌సీ)లో బ్రెజిల్‌కు చెందిన రయానే డోస్ శాంతోస్‌ను ఓడించిన భారత్‌కు చెందిన పూజా తోమర్ చరిత్ర సృష్టించింది. యూఎఫ్‌సీని గెలుచుకున్న తొలి భారత క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫరాబాద్‌కు చెందిన పూజ.. యూఎఫ్‌సీ కాంట్రాక్ట్ సొంతం చేసుకున్న తొలి ఇండియన్‌గా గతేడాదే రికార్డు సొంతం చేసుకుంది. ఇప్పుడు చాంపియన్‌గా నిలిచి అత్యంత అరుదైన రికార్డును తన పేరుపై రాసుకుంది. స్ట్రావెయిట్ డివిజన్‌లో రయానేపై 30-27, 27-30, 29-28 తేడాతో విజయం సాధించింది. తొలి రౌండ్‌లో దూకుడు ప్రదర్శించిన పూజ, రెండో రౌండ్‌లో కొంత వెనుకబడినప్పటికీ మూడో రౌండ్‌లో పుంజుకుని ప్రత్యర్థిని చిత్తుచేసి విజయాన్ని అందుకుంది. పూజ తన విజయాన్ని ఇండియన్ ఫైటర్లు, అభిమానులకు అంకితమిచ్చింది. ఇండియన్ ఫైటర్స్ అంటే ఓటమి చెందేవాళ్లు కాదని నిరూపించాలనుకున్నానని పూజ పేర్కొంది. ఈ విజయం తన ఒక్కరిదే కాదని, భారత అభిమానులు, ఇండియన్ ఫైటర్స్‌ది అని పూజ వివరించింది.

## పిచ్ క్యురేటర్‌కూ తప్పని
## అయోమయం: రోహిత్ శర్మ




టీ20 ప్రపంచ కప్‌లో తొలి విజయం సాధించిన భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. న్యూయార్క్ వేదికగా పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. అయితే, ఆ పిచ్‌పై ఇప్పటికే ఐసీసీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పిచ్‌లో మార్పులు చేస్తారనే వ్యాఖ్యలు వినిపించాయి. వాటిపై ఐసీసీ క్లారిటీ ఇచ్చేసింది. తాజాగా పాక్‌తో మ్యాచ్ సందర్భంగా కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. “న్యూయార్క్ మా సొంత మైదానం కాదు. ఇప్పటి వరకు కేవలం రెండు మ్యాచ్‌లను మాత్రమే ఆడాం. పిచ్‌ను అర్థం చేసుకొనేందుకు అది సరిపోదు. ఒక్కో రోజు ఒక్కోలా పిచ్ ప్రభావం చూపిస్తోంది. దీంతో పిచ్ తయారీలో కీలకమైన క్యురేటర్ కూడా అయోమయానికి గురయ్యాడు. పాక్‌తో మ్యాచ్ ఏ పిచ్‌పై ఆడతామో తెలియదు. అత్యుత్తమ ప్రదర్శన చేసినవారిదే విజయం. అవుట్ ఫీల్డ్ కూడా చాలా నెమ్మదిగా ఉంది. కొన్ని సార్లు ఎక్కువ బౌన్స్‌తో బంతి వెళ్తుంది. మరికొన్నిసార్లు పైకే లేవడం లేదు. ఇక వికెట్ల మధ్య పరుగెత్తడం కూడా చాలా ముఖ్యమే. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన క్రికెట్ ఆడటమే ముఖ్యం. ప్రత్యర్థి ఎవరు? పిచ్ ఎలా ఉంది? అనేవి కీలకం కాదు” అని రోహిత్ తెలిపాడు.

## విండీస్ దెబ్బకు ఉగాండా చిత్తు..
## 39 పరుగులకే ఆలౌట్




సొంతగడ్డపై వెస్టిండీస్ జోరు కొనసాగుతోంది. పసికూన ఉగాండాపై 134 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 173/5 స్కోరు చేసింది. ఛార్లెస్ (44), రస్సెల్ (30), పూరన్ (22), రోవ్‌మన్ పావెల్ (23), రూథర్‌ఫర్డ్ (22) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఉగాండా 39 పరుగులకే కుప్పకూలింది. కేవలం ఒక్క బ్యాటర్ మాత్రమే రెండంకెల స్కోరు చేయడం గమనార్హం. జుమా మియాగి (13లి) టాప్ స్కోరర్. విండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (5/11) రికార్డు ప్రదర్శన చేశాడు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యల్ప స్కోరు చేసిన రెండో జట్టుగా ఉగాండా నిలిచింది. గతంలో (2014) శ్రీలంకపై నెదర్లాండ్స్ కేవలం 39 పరుగులకే కుప్పకూలింది. ఇక అత్యధిక తేడాతో ఘన విజయం సాధించిన రెండో మ్యాచ్ ఇదే. గతంలో కెన్యాపై శ్రీలంక 172 పరుగుల తేడాతో గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు తొలి ఓటమి ఎదురైంది. ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 36 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (39), ట్రావిస్ హెడ్ (34), స్టాయినిస్ (30), మ్యాక్స్‌వెల్ (28) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 165/6 స్కోరుకే పరిమితమైంది. జోస్ బట్లర్ (42), ఫిలిప్ సాల్ట్ (37), మొయిన్ అలీ (25), హ్యారీ బ్రూక్ (20), లియామ్ లివింగ్ స్టోన్ (15) రాణించినా ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. పాట్ కమిన్స్ 2, ఆడమ్ జంపా 2.. హేజిల్‌వుడ్, స్టాయినిస్ చెరో వికెట్ తీశారు. దీంతో ఇంగ్లండ్ రెండు మ్యాచుల్లో ఒక ఓటమి, ఒక మ్యాచ్ రద్దుతో సూపర్ -8 అవకాశాలు సంక్లిష్టంగా మార్చుకుంది.

IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHADBEG - CELL - 918500425222.